తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

జనంసాక్షి

www.janamsakshi.org

కరీంనగర్ - నిజామాబాద్

రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి

పెద్దపల్లి | జగిత్యాల

శుక్రవారం

20 నవంబర్ 2026

పేజీలు : 8

Follow :

పేదల పక్షాన నిలిచిన మహోన్నత నాయకురాలు ఇందిరాగాంధీ

ఘనంగా ఇందిరాగాంధీ జయంతి వేడుకలు

సుల్తానాబాద్,నవంబర్ 19(జనంసాక్షి) :
స్వర్గీయ మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ పేదల పక్షాన నిలబడి పేదరికం అసమాతలను రూపు మాపేందుకు గరీబీ హటావో నినాదాన్ని తీసుకువచ్చి తద్వారా అట్టడుగు బలహీన వర్గాలకు న్యాయం చేసిన మహోన్నతురాలని మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మాజీ మార్కెట్ చైర్మన్ ప్రకాష్ రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సీనియర్ కాంగ్రెస్ నేత ధన్నాయక్ దామోదర్ రావు అన్నారు. గురువారం స్వర్గీయ శ్రీమతి ఇందిరా గాంధీ జయంతి వేడుకలను స్థానిక నెహ్రూ విగ్రహం వద్ద పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వర్గీయ మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ప్రధానిగా ఉన్న సమయంలో భారతదేశానికి ప్రత్యేక గుర్తింపు తీసుకురావడమే కాకుండా, అట్టడుగు పేద వర్గాల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి ఉక్కు మహిళగా గుర్తింపు పొందారని కొనియాడారు. దేశ స్వాతంత్ర్య సమ ప్రార్జ నలో తమ కుటుంబం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రాణ త్యాగం చేశారని తెలిపారు. నేడు భారతీయులంతా భారత దేశంలో అసమానతలు లేకుండా జీవిస్తున్నారంటే ఇందిరా గాంధీ చొరవేనన్నారు. భారతదేశాన్ని సమపాలలో పరిపాలించి, తన విధేయతను చాటి చెప్పిన గొప్ప మహోన్నతురాలు ఇందిరాగాంధీ అని అలాంటి గొప్ప నాయకురాలు జయంతి వేడుకలను నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ఇందిరాగాంధీ ఆశయాలను ప్రతి ఒక్కరు ఆచరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ అంతటి పుష్పలత, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దన్నాయక్ దామోదర్ రావు, మాజీ మార్కెట్ చైర్మన్ ప్రకాష్ రావు, రైతు సెల్ మండల అధ్యక్షులు పన్నాల రామన్న, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు వేగోళం అబ్బయ్య గౌడ్, కౌన్సిలర్లు గాజుల రాజమల్లు, తొర్రి కొండ ప్రభాకర్, సి ద్ద తిరుపతి, చింతల రాజు అమరిశెట్టి రాజలింగం, మోబిన్, రఫీక్, దున్నపోతుల రాజయ్య, పల్ల సురేష్, కామ సంజీవ్ తో పాటు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



పదో వార్డు పార్టీ కార్యాలయంలో ఇందిరా గాంధీ జయంతి వేడుకలు

సుల్తానాబాద్,నవంబర్ 19(జనంసాక్షి) :
స్వర్గీయ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ జయంతి వేడుకలను పదవ వార్డు కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ కార్యాలయంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ పుష్పలత అన్నయ్య గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ తో పాటు మాజీ మార్కెట్ చైర్మన్ ప్రకాష్ రావు సీనియర్ కాంగ్రెస్ నేత బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దన్నాయక్ దామోదర్ రావు తోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



తెలంగాణ తిరుపతి దేవస్థానాన్ని సందర్శించిన కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి..

ఆలయ పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి



కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 19(జనం సాక్షి)
కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండలం తిమ్మాపూర్ గ్రామంలోని ప్రసిద్ధ తెలంగాణ తిరుపతి దేవస్థానాన్ని గురువారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, వేద పండితులు ఆయనకు ఘన స్వాగతం పలికారు.
అనంతరం ఆలయ ప్రాంగణాన్ని, భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలను కలెక్టర్ పరిశీలించారు. ప్రతిరోజూ స్వామివారి దర్శనానికి వచ్చే భక్తుల సంఖ్య, అన్నదాన కార్యక్రమాలు, ప్రత్యేక పూజల సమయంలో రద్దీ, లడ్డూ తయారీ, ప్రసాదాల పంపిణీ తదితర వివరాలను ఆలయ అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఆలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు భక్తులకు మెరుగైన వసతులు కల్పించాలని సూచించారు. పండుగలు, ప్రత్యేక పూజల సమయంలో భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ విక్టర్, ఆర్డీవో రవీందర్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, ఆలయ కమిటీ సభ్యులు, వేద పండితులు పాల్గొన్నారు.

కేశవపట్నం గ్రామసభలో రసాభాస..

ఇందిరమ్మ కమిటీపై గ్రామస్తుల ఆగ్రహం

○అర్హులైన పేదలకు ఇళ్లు, పింఛన్లు అందడం లేదని నిలదీత..

○90 శాతం అంగవైకల్యం ఉన్న చిన్నారికి పింఛన్ రాలేదని తల్లి ఆవేదన

శంకరపట్నం, నవంబర్ 19, జనం సాక్షి: అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందడం లేదంటూ గ్రామస్తులు నిలదీయడంతో శంకరపట్నం మండలం కేశవపట్నంలో గురువారం నిర్వహించిన గ్రామసభ రసాభాసగా మారింది. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత లేదని, అర్హులను పక్కనపెట్టి రాజకీయంగా అనుకూలమైన వారికి, కమిటీ సభ్యులకు సన్నిహితంగా ఉన్నవారికే ఇళ్లు కేటాయిస్తున్నారంటూ గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సర్పంచ్ గోదారి రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ గ్రామసభలో ఇళ్లు, పింఛన్ల మంజూరుపై ప్రజలు తమ సమస్యలను ఏకరువు పెట్టారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన ఓ యువకుడు మాట్లాడుతూ.. గ్రామంలో నిజమైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కావడం లేదని ఆరోపించారు. అర్హులైన వారిని పక్కనపెట్టి, ఇందిరమ్మ కమిటీ సభ్యులకు అనుకూలమైనవారికే ఇళ్లు కేటాయిస్తున్నారని విమర్శించారు. లబ్ధిదారులను ఎంపిక చేసే బాధ్యత కలిగిన ఇందిరమ్మ కమిటీ సభ్యులు గ్రామసభకు ఎందుకు హాజరుకాలేదని ప్రశ్నించారు. క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ చేయకుండానే ఇళ్లను మంజూరు చేస్తున్నారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయని పేర్కొన్నారు.

వార్తా లోపలి పేజీలో





సాదాసీదా వ్యక్తిలా మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు..!

మంథని, నవంబర్ 19 (జనం సాక్షి) :
సాధారణంగా అధికారంలో ఉంటూ ఏదైనా పదవిలో ఉంటేనే ఎంతో హంగామా చేస్తూ హుందాతనాన్ని ప్రదర్శిస్తుంటారు. తమకు ఏ అవసరం వచ్చినా తమ వద్దకే రావాలంటూ హుకుంలు జారీ చేయడం సహజం. కానీ అధికారానికి, హుందాతనానికి విరుద్ధంగా ఒక సాధారణ వ్యక్తిలా వ్యవహరిస్తున్నారు మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్. మంథనిలో ప్రతిపక్ష నాయకుడిగా ప్రజల పక్షాన నిరంతరం పోరాటాలు చేస్తూనే మరోవైపు సాధారణ వ్యక్తిగా వ్యవహరిస్తూ అందరి మన్ననలు పొందుతున్నారు. పేద కుటుంబంలో జన్మించి వివిధ హోదాల్లో ఉన్నా ఇంకా సాదాసీదాగా వ్యవహరిస్తున్నారనడానికి ఇదే నిదర్శనం. గురువారం హెయిర్ కటింగ్ కోసం ఒక సాధారణ వ్యక్తిగా మంథని పట్టణంలోని సెలూన్‌కు వెళ్లి కటింగ్ చేయించుకుని గత పాలకులకు ఆదర్శంగా నిలిచారు.

ఖనిలో ఇందిరాగాంధీ జయంతి వేడుకలు



గోదావరిఖని, జనంసాక్షి :భారత మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ ఇందిరా గాంధీ జయంతి వేడుకలను గురువారం రామగుండం కార్పొరేషన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో గాంధీనగర్‌లోని ఇందిరా గాంధీ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నగర మేయర్ మహంకాళి స్వామి పాల్గొని ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఇందిరా గాంధీ దేశానికి అందించిన సేవలు, ఆమె నాయకత్వం, దేశ అభివృద్ధి కోసం తీసుకున్న నిర్ణయాలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. దేశ ఐక్యత, సమగ్రత కోసం ఆమె చేసిన కృషి భావితరాలకు స్ఫూర్తిదాయకమని కొనియాడా రు. ఆమె ఆశయాలను కొనసాగిస్తూ ప్రజాసేవలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్పొరేషన్ అధ్యక్షులు ఎండి ముస్తఫా, కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

11వ వార్డు వెంకట్రావుపేట అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు దుస్తులు బాలామృతం, పౌష్టికాహారం

పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న కౌన్సిలర్ రెబ్బాస్ మహేష్



మెట్‌పల్లి: నవంబర్ 19, జనం సాక్షి :-మెట్‌పల్లి పట్టణంలోని 11వ వార్డు వెంకట్రావుపేట అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు దుస్తులుబాలామృతం, పౌష్టికాహారాన్ని పంపిణీ చేశారు. చిన్నారుల ఆరోగ్యం, ఎదుగుదల, పోషకాహారంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చిన్నారులకు పౌష్టికాహారం అందించడం ద్వారా వారి ఆరోగ్యకరమైన ఎదుగుదలకు తోడ్పడవచ్చని పేర్కొన్నారు. ప్రతి చిన్నారికి నాణ్యమైన పోషకాహారం అందేలా చూడటం తల్లిదండ్రులు, అంగన్‌వాడీ సిబ్బంది, ప్రజాప్రతినిధుల బాధ్యత అని అన్నారు. చిన్నారులు ఆరోగ్యంగా ఎదిగి మంచి భవిష్యత్తును అందుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బురం రాజేష్, బెదుగం నరేందర్, అంగన్‌వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భూ రికార్డుల ప్రక్షాళనకు రీ-సర్వే కీలకం

రైతుల భూముల హద్దులను కచ్చితంగా గుర్తించాలి

జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 19 (జనం సాక్షి)బాన్సువాడ మండలం వాసుదేవపల్లి రెవెన్యూ గ్రామంలో చేపట్టిన భూముల రీ-సర్వే, గ్రామ సరిహద్దుల నిర్ధారణ పనులను జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి రైతు, పట్టాదారుడికి సంబంధించిన భూముల హద్దులు, విస్తీర్ణాన్ని క్షేత్రస్థాయిలో కచ్చితంగా గుర్తించి రికార్డుల్లో నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. భూముల వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా రికార్డులను సరిచూసి, ఎలాంటి వ్యత్యాసాలు లేకుండా పారదర్శకంగా సర్వే నిర్వహించాలని సూచించారు. రీ-సర్వే ద్వారా భూముల హద్దులు, విస్తీర్ణంపై స్పష్టత ఏర్పడటంతో భవిష్యత్తులో భూ వివాదాలకు అవకాశం ఉండదని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం సర్వే పనులను పకడ్బందీగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విక్టర్, ఆర్డీవో రవీందర్ రెడ్డి, తహసీల్దార్ రాజా నరేందర్ గౌడ్, ఉప సర్వేయర్ తిరుమలేష్, సర్వేయర్ మధు, లైసెన్స్ పొందిన సర్వేయర్లు సాజిద్, అలీం ఖాన్, గిర్దావర్ రాజు, గ్రామ ప్రణాళిక అధికారి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

బాన్సువాడలో స్పెషల్ రైస్ కౌంటర్ ప్రారంభం

సామాన్యులకు తక్కువ ధరలకే నాణ్యమైన సన్న బియ్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం



కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 19 (జనం సాక్షి)సామాన్య ప్రజలకు నాణ్యమైన సన్న బియ్యాన్ని తక్కువ ధరలకు అందించడంతో పాటు బహిరంగ మార్కెట్‌లో ధరల పెరుగుదలను నియంత్రించడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అన్నారు. గురువారం బాన్సువాడ పట్టణంలోని తిరుమల రైస్ షాప్ వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక సన్న బియ్యం విక్రయ కేంద్రం (స్పెషల్ రైస్ కౌంటర్)ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తగ్గి వ్యవసాయ ఉత్పత్తులపై ప్రభావం పడుతున్న నేపథ్యంలో బియ్యం ధరలు పెరుగుతున్నాయని తెలిపారు. ప్రజలకు సరసమైన ధరలకు నాణ్యమైన బియ్యం అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక రైస్ కౌంటర్లను ఏర్పాటు చేస్తోందన్నారు. రేషన్ కార్డుదారులతో పాటు అల్పాదాయ వర్గాలకు చెందిన రేషన్ కార్డులు లేని వారు కూడా ఈ కేంద్రాల్లో బియ్యం కొనుగోలు చేయవచ్చని స్పష్టం చేశారు. ఈ కేంద్రంలో బీపీటీ కొత్త బియ్యం కిలో రూ.53, బీపీటీ స్టీమ్ రూ.64, ఆర్ఎన్ఆర్ (తెలంగాణ సోనా) రూ.64, హెచ్ఎంటీ స్టీమ్ రూ.72, జేఎస్ఆర్ స్టీమ్ బియ్యం రూ.78 చొప్పున విక్రయిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రత్యేక రైస్ కౌంటర్ ఏర్పాటుకు సహకరించిన తిరుమల రైస్ షాప్ నిర్వాహకుడు వెంకన్నను కలెక్టర్ అభినందించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విక్టర్, జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, ఆర్డీవో రవీందర్ రెడ్డి, తహసీల్దార్ రాజా నరేందర్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరాగాంధీకి ఘన నివాళులు

దేశానికి ఆమె చేసిన సేవలు చిరస్మరణీయం



సిరిసిల్ల టౌన్ నవంబర్ 19 (జనం సాక్షి)మాజీ ప్రధాని ఇందిరా గాంధీ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్ అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూర దేవరాజు ఆధ్వర్యంలో గురువారం మాజీ ప్రధాని, భారతరత్న ఇందిరా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని గాంధీ చౌక్ పద్ద ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నివాళులర్పించారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ గ్రంథాలయం చైర్మన్ నాగుల సత్యనారాయణ, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూర దేవరాజులు మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి అనేక సంక్షేమ పథకాలను అమలు చేసి, పేద ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడానికి మాజీ ప్రధాని ఇందిరాగాంధీ ఎంతో కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సత్తు శ్రీనివాసరెడ్డి, ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకునూరి బాలరాజు, గడ్డం నరసయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి రాగుల జగన్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఆడెపు చంద్రకళ, కౌన్సిలర్లు కూరపాటి శ్రీశైలం, బొద్దుల శ్రీనివాస్, లింగంపల్లి గంగరాజు, వెంగళ లక్ష్మీ నరసయ్య, పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బొప్ప దేవయ్య, ప్రధాన కార్యదర్శి నీలి రవీందర్, మాజీ పట్టణ అధ్యక్షులు పత్తిపాక లక్ష్మీరాజం, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్.కె రియాజు, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, వార్డు అధ్యక్షులు కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



ఘనంగా మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి వేడుకలు

తంగళ్ళపల్లి, నవంబర్ 19, జనం సాక్షి.తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని ఇంది రమ్మ కాలనీలో మాజీ ప్రధాని దివంగత ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మునిగేల రాజు ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి పుష్పా ంజలు ఘటించారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా మాజీ ప్రధాని ఇందిరాగాంధీ ఎన్నో ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేశారని అన్నారు. బ్యాంకుల జాతీయ కరణ, దేశ ప్రజలకు హక్కులు కల్పించి, మహోన్నత ఉక్కు మహిళగా పేరుగాంచిందని అన్నారు. దేశం కోసం ఇందిరాగాంధీ కుటుంబం ప్రాణ త్యాగాలు చేసిన కుటుంబం అని తెలిపారు. ఆమె ఆశయ సాధనలో తెలంగాణ రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలనను కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. అనంతరం ఇందిరమ్మ బీమా కరపత్రాలను ఆవిష్కరించి, గడపగడపకు తిరిగి కరపత్రాలు పంపిణీ చేసి ప్రతి కుటుంబానికి 5 లక్షల రూపాయల జీవిత భీమా పథకంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తంగళ్ళపల్లి సర్పంచ్ మోర లక్ష్మీరాజం,నేరెళ్ల నర్సింగం గౌడ్, శ్రీనివాస్ గౌడ్, బండి పరశురాములు గౌడ్, రాపల్లి ఆనందం, చందు,లింగాల భూపతి, కటకం రాజు, సుద్దాల శ్రీనివాస్, కరుణాకర్, పొన్నాల లక్ష్మణ్, సామల గణేష్ తదితరులు కాంగ్రెస్ పార్టీ నాయకుల పాల్గొన్నారు.

భామ్లా నాయక్ తండాలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



మంథని, నవంబర్ 19 (జనంసాక్షి) : పెద్దపల్లి జిల్లా మంథని నియోజక వర్గం పరిధిలోని భామ్లా నాయక్ తండా గ్రామ పంచాయతీలో గ్రామ సర్పంచ్ అఖిల అంజినాయక్ ఆధ్వర్యంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేసి, ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రాముఖ్యత, పథకం ద్వారా కుటుంబాలకు కలిగే భద్రత, ప్రయోజనాల గురించి వివరించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి అందేలా గ్రామ పంచాయతీ కృషి చేస్తుందని సర్పంచ్ అఖిల అంజినాయక్ తెలిపారు. గ్రామ ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుబాటులోకి తీసుకురావడంలో గ్రామ పంచాయతీ నిరంతరం కృషి చేస్తుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రాజేశ్వరి సారయ్య నాయక్, వార్డు సభ్యులు బదావత్ దేవా, బదావత్ మంజుల, బదావత్ యమున, ఇస్లావత్ రాజేశ్వరి, ఇస్లావత్ రాజేశ్, భూక్య రాజేష్, భూక్యా తిరుపతి, తండా పెద్దమనిషి కెలదాన్ నాయక్, గ్రామ కార్యదర్శి అనిల్, రేషన్ డీలర్ రాజు నాయక్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

పేదలకు పింఛన్లతో ఆర్థిక భరోసా

- **యువత మద్యానికి దూరంగా ఉండాలి**
- **అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం**



బాన్సువాడ, నవంబర్ 18: (జనం సాక్షి)సంక్షేమానికి ప్రాధాన్యమిస్తూ అర్హులైన పేదలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి అన్నారు. బాన్సువాడ నియోజకవర్గంలోని నస్రుల్లాబాద్, వర్ని, చందూర్, మోస్రా మండల కేంద్రాల్లో నూతనంగా మంజూరైన చేయూత పింఛన్ల మంజూరు పత్రాలను బుధవారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పోచారం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ సంక్షేమ పథకాలు సమాజంలోని అట్టడుగు వర్గాలకు చేరినప్పుడే వాటి లక్ష్యం నెరవేరుతుందన్నారు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు నెలనెలా అందించే పింఛన్లు కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాదని, వారి ఆత్మ గౌరవంతో కూడిన జీవితానికి భరోసా కల్పిస్తాయని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్లు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని, ఆర్థిక ఇబ్బందులతో పేద కుటుంబాలు ఇబ్బందులు పడకూడదన్నదే ప్రభుత్వ సంకల్పమని తెలిపారు.యువతలో పెరుగుతున్న మద్యపాన వ్యసనం అందోళన కలిగిస్తోందని అన్నారు. గ్రామాల్లో బెల్ట్ షాపుల కారణంగా కొందరు యువకులు చిన్న వయస్సులోనే మద్యానికి బానిసలై రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో వారి కుటుంబాలు పెద్ద దిక్కును కోల్పోయి ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు.యువత మద్యానికి దూరంగా ఉండాలని, గ్రామాల్లో బెల్ట్ షాపుల నియంత్రణపై పెద్దలు, గ్రామస్థులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని పిలుపునిచ్చారు. బెల్ట్ షాపుల విషయంలో కఠినంగా వ్యవహరిస్తూ యువత భవిష్యత్తును, కుటుంబాల సంక్షేమాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర మాజీ ఆగ్రోస్ ఛైర్మన్ కాసుల బాలరాజు, బాన్సువాడ ఆర్డీవో రవీందర్ రెడ్డి, ఆయా మండలాల ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, పింఛన్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

స్వర్గీయ మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీకి ఘన నివాళులు

టిపిసిసి సీనియర్ నాయకులు కొమిరెడ్డి విజయ్ ఆజాద్



మెట్ పల్లి :- నవంబర్ 19, జనం సాక్షి:- స్వర్గీయ మాజీ ప్రధాని భారతరత్న శ్రీమతి ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా టిపిసిసి సీనియర్ నాయకులు కొమిరెడ్డి విజయ్ ఆజాద్ స్థానిక పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి గురువారం పట్టణంలోని ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ మేరకు విజయ్ ఆజాద్ మాట్లాడుతూ... గరీబీ హటావో నినాదంతో దేశవ్యాప్త ఉద్యమానికి శ్రీకారం చుట్టిన ఇందిరాగాంధీ..నిరుపేద వర్గాలకు దేశవ్యాప్తంగా ఇందిరమ్మ ఇండ్లతో నీడ కల్పించారని కొనియాడారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి స్థాత్మకంగా రూపొందించిన "ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం"పై రాష్ట్రవ్యాప్తంగా హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయని, ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డిని అభినందిస్తూ విజయ్ ఆజాద్ పార్టీ నాయకులు ఆయన చిత్రపటానికి క్షీరభిషేకం చేశారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని కోటి కుటుంబాలకు ఆర్థిక భద్రతతో పాటు అర్హులైన ప్రతి కుటుంబానికి రూపాయలు ఐదు లక్షల జీవిత బీమా రక్షణ కల్పించబడుతుందని తెలిపారు. అదేవిధంగా కుటుంబ పెద్దను కోల్పోయిన సందర్భాల్లో ఆ కుటుంబం ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి వీలుగా భీమా సొమ్ము అండగా నిలబడుతుందని, దీంతో బడుగు, బలహీన వర్గాలకు భరోసా కల్పించడంతోపాటు, సామాజిక భద్రత మరింత బలోపేతం చేసినట్లు అవుతుందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి జిల్లా ఉపాధ్యక్షుడు ఖాళీద్, పట్టణ పార్టీ మాజీ అధ్యక్షులు జెట్టి లింగం, మెట్పల్లి పాత తాలూకా బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు ఎర్రోళ్ల హనుమాన్లు యాదవ్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ పెంట ప్రణయ్ తేజ, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పుట్ట గోపి, ట్రస్ట్ మాజీ చైర్మన్ కొమ్ముల సంతోష్ రెడ్డి, ట్రస్ట్ మాజీ మెంబర్ న్యాయవాది పొట్ట రాజేశ్వర్, మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కటకం గంగారెడ్డి, సొసైటీ డైరెక్టర్ గోరువంతులు మారుతి, టిపిసిసి ఫిషరీస్ రాష్ట్ర కార్యదర్శి పల్లికొండ ప్రవీణ్, సీనియర్ నాయకులు షేర్ రాజు, సోమిడి రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు..

15 రోజుల్లో 5 కీలక కీళ్ల మార్పిడి శస్త్రచికిత్సలు



గోదావరిఖని, జనంసాక్షి :రామగుండం సిమ్స్, (జిజిహెచ్) ఆర్థోపెడిక్స్ విభాగం ఆధ్వర్యంలో 5 కీలక కీళ్ళ మార్పిడి శాస్త్ర చికిత్సలు నిర్వహించారు. 15 రోజుల్లోనే ఈ శస్త్ర చికిత్స లు చేసి వైద్యులు శభాష్ అనిపించుకున్నారు. సంక్లిష్టమైన ఇలిజరోవ్ శస్త్రచికిత్స నిర్వహించి మరో మైలురాయిని చేరుకుకొన్నారు. ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ /ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి రామగుండంలోని ఆర్థోపెడిక్స్ (ఎముకల) విభాగం గత 15 రోజుల్లో టోటల్ నీ రీప్లేస్మెంట్ పూర్తి మోకాలి మార్పిడి), టోటల్ హిప్ రీప్లేస్మెంట్ పూర్తి తుంటి మార్పిడి) సహా ఐదు ప్రధాన కీళ్ల మార్పిడి శస్త్రచికిత్సలను విజయవంతంగా నిర్వహించి ఒక ముఖ్యమైన వైద్య మైలురాయిని సాధించింది.అంతేకాకుండా, ఎముక అతుక్కోకపోవడం వల్ల ఏర్పడిన అత్యంత సంక్లిష్టమైన కాలి ఎముక విరుగుడు, కేసుకు అధునాతన ఇలిజరోవ్ శస్త్రచికిత్సను కూడా వైద్య బృందం విజయవంతంగా పూర్తి చేసింది.ఇదే ఒరవడిని కొనసాగిస్తూ, వైద్య బృందం గురువారం మరో రెండు కీళ్ల మార్పిడి శస్త్రచికిత్సలను విజయవంతంగా పూర్తి చేసింది. తద్వారా ప్రముఖ కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా స్థానిక రోగులకు అత్యాధునిక టెర్షియరీ స్థాయి వైద్య సేవలను అందిస్తోంది.శస్త్రచికిత్స బృందం అండ్ నాయకత్వం ఆర్థోపెడిక్స్ విభాగాధిపతి, ప్రొఫెసర్ డాక్టర్ సి. ప్రదీప్ చంద్ర నేతృత్వంలో ఈ శస్త్రచికిత్సలు జరిగాయి. ఈ బృందంలో అంకితభావంతో పనిచేసిన ఇతర వైద్యులు డాక్టర్ యాకూబ్, డాక్టర్ హేమంత్, డాక్టర్ రాజేందర్, ఇతర అధ్యాపక సభ్యులు, సీనియర్ రెసిడెంట్లు, పీజీ విద్యార్థులు పాల్గొన్నారు. సంస్థాగత మద్దతు అండ్ అభినందనలు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ హిమబిందు సింగ్ అందించిన నిరంతర పరిపాలనా సహకారం మరియు మౌలిక సదుపాయాల మద్దతు వల్ల ఈ ఘనత సాధ్యమైంది. అత్యంత ఖర్చుతో కూడుకున్న సంక్లిష్టమైన కీళ్ల మార్పిడి శస్త్రచికిత్సలు మరియు ఇలిజరోవ్ వంటి అరుదైన చికిత్సలను ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజలకు అందుబాటులోకి తెచ్చినందుకు మరియు వారి అంకితభావానికి సివిల్ సర్జన్ ఆర్ఎంఓ డాక్టర్ కృపాబాయి, ఆసుపత్రి యాజమాన్యం ఆర్థోపెడిక్స్ బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు.

ఓబులాపూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం



తంగళ్ళపల్లి, నవంబర్ 19, జనం సాక్షి:తంగళ్ళపల్లి మండలం,ఓబులాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో బాలల దినోత్సవం పురస్కరించుకొని స్వయం పరిపాలన కార్యక్రమం చేపట్టారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి పాఠ్యాంశాలు బోధించారు. డీఈవోగా రఘుడు పావని, ప్రధానోపాధ్యాయులుగా ఎస్ రిషివర్ధన్ బాధ్యతలు నిర్వహించారు. స్వయం పరిపాలన కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తాము చదువుకున్న తరగతి గదులలో పాఠ్యాంశాలు బోధించడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. పాఠశాలలో మొత్తం 35 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా బాధ్యతలు నిర్వర్తించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీ వాణి స్కూల్‌లో బాలల దినోత్సవ వేడుకలు



ఇల్లంతకుంట, నవంబర్ 19 (జనంసాక్షి):ఇల్లంతకుంట మండల కేంద్రంలోని శ్రీ వాణి హైస్కూల్‌లో బాలల దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా, అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ వేషధారణల్లో పాఠశాలకు హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.అనంతరం పాఠశాల ఆవరణలో విద్యార్థులచే పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. చిన్నారులు ఆటపాటలు, నృత్య ప్రదర్శనలతో సందడి చేశారు. విద్యార్థుల ప్రతిభను చూసి ఉపాధ్యాయులు, పాఠశాల యాజమాన్యం అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ గణగోని శ్రీకాంత్, ప్రిన్సిపాల్ కొయ్యడ సత్యనారాయణ, ఉపాధ్యాయులు శిల్పా, సుష్మ, మౌనిక, స్వర్ణ, స్వప్న, కరుణ, బాబు, శ్రీకాంత్, శ్రీనివాస్, ఇన్నిరా, రేణుక, ఆకాంక్ష, శ్రీలత, అనిత, రజిత తదితరులు పాల్గొన్నారు.

ఉచితంగా నేత్ర వైద్య పరీక్షలు



ముస్తాబాద్ నవంబర్ 19(జనం సాక్షి)ముస్తాబాద్ మండల కేంద్రంలోని మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మట్ట వెంకటేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో లైన్స్ క్లబ్ ఆఫ్ ఎల్లారెడ్డి పేట ఆధ్వర్యంలో లైన్స్ కంటి ఆసుపత్రి రేకుర్తి కరీంనగర్ వారు ఉచితంగా నిర్వహించిన క్యాంపును గ్రామ సర్పంచ్ మట్ట వెంకటేశ్వర్ రెడ్డి ప్రారంభించారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి వ్యక్తి ప్రపంచాన్ని చూడాలంటే నేత్రం ముఖ్యం ఆ చూపు కోల్పోతే ఎంత ప్రమాదకరం అందుకే అడ్వాన్సుగా కంటి పరీక్షలు చేయించుకొని చూపును కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి వ్యక్తి బాధ్యత మండల కేంద్రంలోని ముస్తాబాద్ పట్టణ ప్రజలతో పాటు వివిధ గ్రామాలలో ప్రజలు ఈ ఉచిత కంటి పరీక్షను సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రజలను కోరారు, ఈ కార్యక్రమంలో పోతుగల్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అరుట్ల మహేష్ రెడ్డి, సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏళ్ల బాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గజ్జల రాజు, బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు బొంపల్లి సురేందర్రావు, పట్టణ అధ్యక్షులు ఎద్దండి నరసింహారెడ్డి, ఉపసర్పంచ్ తాళ్ల విజయ్ రెడ్డి, వివిధ పార్టీ నాయకులు, లైన్స్ క్లబ్ ఎల్లారెడ్డిపేట ప్రెసిడెంట్ బోయిని మహేదేవ్, సెక్రెటరీ గుర్రాల రాజిరెడ్డి, ట్రెజర్ వంగ శ్రీకాంత్ రెడ్డి, జూన్ చైర్మన్ రామచంద్రం, కొల్లూరు శంకర్ నాయని భాస్కర్ రెడ్డి ముత్యాల శ్రీనివాస్ రెడ్డి నంది కిషన్ రావుల లింగారెడ్డి,పాల్గొన్నారు.

దోమకొండ లెక్చరర్ ఉమాశేషారావుకు సన్మానం



కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 19 (జనం సాక్షి)జిల్లా కేంద్రం లోని జిల్లా గ్రంథాలయంలో 59వ వారోత్సవాల్లో భాగంగా బుధవారం సాయంత్రం నిర్వహించిన కవి సమ్మేళనంలో దోమకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల లెక్చరర్ ఉమాశేషారావు వైద్య ఘనంగా సన్మానం అందుకున్నారు. సామాజిక ఇతివృత్తాలపై నిర్వహించిన ఈ కవి సమ్మేళనంలో పలువురు కవులు తమ కవితలను వినిపించారు. ఈ సందర్భంగా 'గ్రంథాలయాలు' అనే అంశంపై వచన కవితను వినిపించిన ఉమాశేషారావును జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్ర కాంత్ రెడ్డి, కార్యదర్శి వంశీ ఘనంగా సన్మానించారు. కార్యక్రమానికి తెరవే అధ్యక్షుడు గఫూర్ శిర్షక్, ప్రముఖ సినీ గేయ రచయిత రుద్రాంగి రమేష్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వల్లంపట్లలో ప్రీ-ప్రైమరీ పాఠశాల ప్రారంభోత్సవం



ఇల్లంతకుంట, నవంబర్ 19 (జనంసాక్షి):ఇల్లంతకుంట మండలం లోని వల్లంపట్ల గ్రామ ప్రాథమిక పాఠశాల ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రీ-ప్రైమరీ పాఠశాలను గురువారం ఘనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ నేరెళ్ల విజయ్ గౌడ్, ఇల్లంతకుంట మండల విద్యాధికారి చెప్యాల శ్రీనివాస్, వల్లంపట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు దూస గోవర్ధన్, ఎంపీపీస్ ప్రధానోపాధ్యాయులు కటకం శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ నేరెళ్ల విజయ్ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా ప్రీ-ప్రైమరీ నుంచి ఇంటర్మీడియట్ వరకు ఒకే ప్రాంగణంలో విద్య అందించే దిశగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. పేద, బడుగు, బలహీన వర్గాల పిల్లలకు ఉచితంగా నాణ్యమైన విద్య అందించాలనే ఉద్దేశంతో ప్రీ-ప్రైమరీ పాఠశాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని సౌకర్యాలతో నాణ్యమైన విద్య అందుబాటులో ఉందని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

స్వర్గీయ ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ఘనంగా నివాళులు



ముస్తాబాద్ నవంబర్ 19(జనం సాక్షి)ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామంలో గ్రామ సర్పంచ్ పెద్ది గారి యాదమ్మ శ్రీనివాస్ ఆధ్వర్యంలో భారత మాజీ ప్రధానమంత్రి, భారతరత్న, స్వర్గీయ ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పెద్దిగారి యాదమ్మ శ్రీనివాస్ మాట్లాడుతూ, ఇందిరా గాంధీ దేశ ఐక్యత, సమగ్రత, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప నాయకురాలని కొనియాడారు. ఆమె ధైర్యసాహసాలు, నాయకత్వ లక్షణాలు, దేశం పట్ల ఉన్న అంకితభావం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని తెలిపారు.ఇందిరా గాంధీ ఆశయాలను కొనసాగిస్తూ ప్రజాసేవలో ముందుకు సాగాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు పాల్గొని స్వర్గీయ ఇందిరా గాంధీకి ఘన నివాళులర్పించారు.

స్వర్ణోత్సవ మహాసభలను విజయవంతం చేయండి



గోదావరిఖని, జనంసాక్షి :ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 22న పెద్దపల్లి పట్టణంలో జరుపుతున్న స్వర్ణోత్సవ మహాసభలను విజయవంతం చేయవలసిందిగా ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, స్వర్ణోత్సవాల కమిటీ జిల్లా కన్వీనర్ మైస రాజేష్, సింగరేణి ఎస్సీ , ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ సలహాదారులు పులిమోహన్ పిలుపునిచ్చారు, గురువారం గోదావరిఖని ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఏర్పడి 50 సంవత్సరాలు గడుస్తున్న సందర్భంగా పెద్దపల్లి జిల్లాలో ప్రజా ప్రతినిధులు వివిధ రాజకీయ పార్టీల నాయకులు స్వచ్ఛంద సంస్థలు దళిత సంఘాల నాయకులు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు కార్యకర్తలు సహకారంతో, అంగరంగ వైభవంగా స్వర్ణోత్సవ మహాసభలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు, 50 సంవత్సరాల కాలంలో దళిత బహుజన అణగారిన వర్గాలకు అండగా ఉన్న ఏకైక సంఘం ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం అని అన్నారు. పోరాటాల చరిత్ర గలిగిన ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఈ నెలలో 50 సంవత్సరాలు స్వర్ణోత్సవాలను జరుపుకుంటున్న, ఈ మహాసభలకు మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు , అట్లూరి లక్ష్మణ్ కుమార్, డాక్టర్ జి వివేక్ వెంకటస్వామి, ప్రభుత్వ విప్ విజయ రమణారావు, పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీకృష్ణ, సీనియర్ ఐఏఎస్ అధికారి నరహరి, మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు వివిధ రాజకీయ పార్టీల నాయకులు హాజరవుతున్నట్లు వెల్లడించారు. ఈ విలేకరుల సమావేశంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఉత్తర తెలంగాణ జిల్లాల ఇన్చార్జి బొంకూరి మధు, ఆల్ ఇండియా అంబేద్కర్ విగ్రహ సంఘం పెద్దపల్లి జిల్లా స్వర్ణోత్సవాల కమిటీ కన్వీనర్ మైసరాజేష్, సింగరేణి ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ సలహాదారులు పులి మోహన్ ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం సీనియర్ నాయకులు ఇంటి బిల్లి రవీంద్ర కుమార్, శనిగరం చంద్రశేఖర్, పానుగంటి రాజలింగం, బూడిద మహేందర్, పుల్లూరి మహేందర్, బూడిద సమ్మయ్య, బాదేవెంకటేష్ ఎంఏ కరీం, రామగిరి రమేష్, కాంపల్లి పెల్లి నరసయ్య, ఇందారపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గానికి సన్మానం



తంగళ్ళపల్లి, నవంబర్ 19, జనం సాక్షి.తంగళ్ళపల్లి మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏఎంసీ నూతన పాలకవర్గానికి మండల అధ్యక్షుడు మునిగేల రాజు, సర్ కో-ఆర్డినేటర్ జలగం ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సత్తు శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ గుగ్గిల శ్రీకాంత్ గౌడ్, డైరెక్టర్లకు శుభాకాంక్షలు తెలిపి శాలువాలతో సన్మానించారు. అధిష్టానం, నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి మీపై నమ్మకం ఉంచి మీకు అప్పగించిన బాధ్యతలను విస్మరించకూడదని అన్నారు. మీ పరిధిలోని గ్రామాలు, రైతుల సమస్యలను పరిష్కరించి ప్రజలకు అందుబాటులో ఉండాలని పేర్కొనారు. ప్రభుత్వం చేపట్టే సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి కాంగ్రెస్ పార్టీకి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, నూతనంగా నియమితులైన ఏఎంసీ పాలకవర్గం పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. గ్రామాలలో ఉన్న చివరి వ్యక్తి వరకు ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాలు చేరే విధంగా చూడాలని అన్నారు. రానున్న రోజుల్లో ఏలినో ప్రభావం తీవ్రంగా ఉండబోతుందని రైతులకు, ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపట్టి రైతులను వరి సేద్యం కాకుండా ఆరుతడి పంటలో వైపు మొగ్గు చూపే విధంగా చూడాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో తంగళ్ళపల్లి సర్పంచ్ మోర లక్ష్మీరాజం,నేరెళ్ల నర్సింగం గౌడ్, శ్రీనివాస్ గౌడ్, బండి పరశురాములు గౌడ్, రాపల్లి ఆనందం, చందు,లింగాల భూపతి, రాజు, సుద్దాల శ్రీనివాస్, కరుణాకర్, పొన్నాల లక్ష్మణ్, సామల గణేష్ తదితరులు కాంగ్రెస్ పార్టీ నాయకుల పాల్గొన్నారు.

వరి ధాన్యం కొనుగోళ్లలో జాప్యం నివారించాలి



రైతు ప్రభుత్వం పేరుతో రైతు నడ్డి విరుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

గన్నేరువరం, నవంబర్ 19 (జనంసాక్షి):గన్నేరువరం మండల పరిధిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించి, రైతులు పండించిన ధాన్యాన్ని ఎలాంటి జాప్యం లేకుండా కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా పార్టీ గన్నేరువరం మండల శాఖ ఆధ్వర్యంలో బుధవారం గన్నేరువరం ఎమ్మార్వో కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీజేపీ మండల ప్రధాన కార్యదర్శులు పుల్లెల రాము, బొమ్మాడి సురేందర్ రెడ్డి మాట్లాడుతూ, రైతులు ఎన్నో కష్టనష్టాలకు ఓర్చి పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. తుఫాన్ ప్రభావంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ధాన్యం తడిసిపోకుండా అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన గన్నీ బ్యాగులు, తూకం యంత్రాలు, ఇతర సౌకర్యాలను అందుబాటులో ఉంచాలని, రైతులు రోజుల తరబడి కొనుగోలు కేంద్రాల వద్ద వేచి ఉండే పరిస్థితిని నివారించాలని అన్నారు. రైతుల సంక్షేమమే దేశ సంక్షేమమని, రైతులకు అన్యాయం జరిగితే భారతీయ జనతా పార్టీ చూస్తూ ఊరుకోదని స్పష్టం చేశారు. రైతుల సమస్యలను అధికారులు వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో రైతుల పక్షాన పార్టీ ఆధ్వర్యంలో పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. రైతులకు న్యాయం జరిగే వరకు భారతీయ జనతా పార్టీ రైతుల పక్షాన నిలబడి పోరాటం కొనసాగిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం మండల అధ్యక్షులు మచ్చ సాయికృష్ణ, నాయకులు టేకు అనిల్, పుల్లెల జగన్మోహన్, జీల కుమార్ యాదవ్,ఏలేటి శ్రీకాంత్ రెడ్డి, , మునిగంటి లింగయ్య, గడ్డం రమణ రెడ్డి, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇల్లంతకుంటలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలకు కరపత్రం ఆవిష్కరణ

- **ఈ నెల 26న మండల అభివృద్ధి ఐక్య వేదిక ఆధ్వర్యంలో వేడుకలు**
- **రాజకీయాలకు అతీతంగా ప్రజలందరూ పాల్గొనాలి: ఐక్య వేదిక అధ్యక్షుడు సావనపెల్లి రాకేష్**



ఇల్లంతకుంట, నవంబర్ 19 (జనంసాక్షి):ఇల్లంతకుంట బస్టాండ్ ఆవరణలో మండల అభివృద్ధి ఐక్య వేదిక అధ్యక్షుడు సావనపెల్లి రాకేష్ ఆధ్వర్యంలో ఈ నెల 26న ఇల్లంతకుంటలో నిర్వహించనున్న భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలకు సంబంధించిన కరపత్రాన్ని బుధవారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో సావనపెల్లి రాకేష్ మాట్లాడుతూ.. మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు ఒకచోట చేరి భారత రాజ్యాంగ గొప్పతనాన్ని, దాని ప్రాముఖ్యతను తెలుసుకోవాలనే ఉద్దేశంతో ఈ వేడుకలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ వేడుకలు ఏ ఒక్క రాజకీయ పార్టీకి, కులానికి సంబంధించినవి కావని, ఇది ప్రజలందరి రాజ్యాంగ వేడుక అని పేర్కొన్నారు.ఈ నెల 26న నిర్వహించే వేడుకలకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్యేలు డాక్టర్ రసమయి బాలకిషన్, ఆరెపల్లి మోహన్, రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యుడు ఓరుగంటి ఆనంద్ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరుకానున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా బహుజన కళాకారులచే ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ వేడుకలకు మండలంలోని అన్ని గ్రామాల ప్రజాప్రతినిధులు, మేధావులు, కుల సంఘాల నాయకులు, యువకులు, విద్యార్థులు, మహిళలు, ప్రజలందరూ రాజకీయాలకు అతీతంగా పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని రాకేష్ కోరారు.ఈ కార్యక్రమం లో ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ జిల్లా కమిటీ సభ్యుడు బడుగు లింగయ్య, తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి తీపిరెడ్డి తిరుపతిరెడ్డి, బీఎస్పీ జిల్లా కార్యదర్శి ఏనుగుల లింగన్న, బీజేపీ రాష్ట్ర నాయకుడు మ్యాకల మల్లేశం, ఎంఎస్పీ రాజన్న సిరిసిల్ల జిల్లా కన్వీనర్ ఖానాపురం లక్ష్మణ్ మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు గుండ్రెడ్డి రాజు మాదిగ, నాయకులు సుదగోని నారాయణ గౌడ్, శ్రీనివాస్, భూమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ఘన నివాళులు

దేశ సమగ్రత, సమైక్యత కోసం ఇందిరమ్మ చేసిన సేవలు చిరస్మరణీయం.. జువ్వాడి నర్సింగరావు



మెట్‌పల్లి: నవంబర్ 19, జనం సాక్షి:- భారత మాజీ ప్రధానమంత్రి, భారతరత్న శ్రీమతి ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా మెట్‌పల్లి పట్టణంలోని జువ్వాడి భవన్‌లో తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం మెట్‌పల్లి పట్టణంలోని ఇందిరమ్మ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ.. భారతదేశ తొలి మహిళా ప్రధానమంత్రిగా దేశానికి విశేష సేవలందించిన ఇందిరా గాంధీ ధైర్యసాహసాలు, నాయకత్వ లక్షణాలు, దేశం పట్ల ఆమెకు ఉన్న నిబద్ధత ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. దేశ సమగ్రత, సమైక్యతను కాపాడటంలో ఆమె కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. పేదలు, రైతులు, కార్మికులు, మహిళలు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఇందిరా గాంధీ అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని, సామాన్య ప్రజల సంక్షేమానికి ఆమె చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. దేశ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ఆమె చూపిన నాయకత్వం నేటి తరానికి కూడా ఆదర్శప్రాయమని అన్నారు.ఇందిరా గాంధీ ఆశయాలను కొనసాగిస్తూ ప్రజాసేవలో ముందుకు సాగడమే ఆమెకు అందించే నిజమైన నివాళి అని జువ్వాడి నర్సింగరావు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన లబ్ధిదారులకు పెన్షన్ మంజూరు చేయాలి

బిఆర్ఎస్ .. సీపీఐ ఫ్లోర్ లీడర్ మేకల సమ్మయ్య.. మార్కపురి సూర్య హెచ్చరిక..



గోదావరిఖని, జనంసాక్షి :రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో సుమారు 3,500 పై చిలుకు దరఖాస్తులు చేయూత పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకుంటే సుమారు 600 పైచిలుకు దరఖాస్తులు రిజెక్ట్ చేయడం జరిగిందని టిఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ మేకల సమ్మయ్య యాదవ్, సిపిఐ ఫ్లోర్ లీడర్ మార్కాపురి సూర్య అన్నారు. గోదావరిఖని ప్రెస్ క్లబ్లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. అర్హత కలిగిన అప్లికేషన్లు కూడా రిజెక్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ సంబంధించిన అర్హులైన దరఖాస్తుదారులకు శనివారం లోపల పెన్షన్లు మంజూరు చేయనట్టయితే అర్హులైన ధరకాస్తుదారులతో మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని వారన్నారు. రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ అవినీతి గురించి మాట్లాడుతున్నారని, యధారాజా తథాప్రజా .. రాజు ఎలా ఉంటే సైనికుడు కూడా అదే పద్ధతిలో ఉంటారని, ఎమ్మెల్యే ఇష్టానుసారంగా రామగుండంలో అవినీతికి పాల్పడుతూ తన కేడర్కు మాత్రం అవినీతి చేయవద్దని చెబితే ఎలా అని ప్రశ్నించారు. అంతేకాకుండా నిన్న చౌరస్తాలో ఏర్పాటు చేసిన సభలో కనీసం వసతులు కల్పించే పరిస్థితి లేదని డివిజన్ సంబంధించిన కౌంటర్లు ఏర్పాటు చేయడానికి సరైన పద్ధతి కాదని అన్నారు. రామగుండం మున్సిపల్ కమిషనర్ కు కేవలం కమిషనర్ కుర్చీ, డబ్బు సంపాదించడానికి తప్ప, ప్రజలకు సేవ చేయడానికి కాదు అనే పద్ధతిలో వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. వైట్ రేషన్ కార్డు ఉండి కూడా అనేకమంది పెన్షన్లు రిజెక్ట్ చేయడం జరిగిందని, మరి మా ప్రభుత్వమే రేషన్ కార్డులను మంజూరు చేయడం జరిగిందని చెప్పే నాయకులకు ప్రశ్నలు వేస్తున్నామన్నారూ.రేషన్ కార్డులు ఇచ్చిన సందర్భంలో మీరు బ్రోకర్లను పెట్టుకొని దొంగతనంగా రేషన్ కార్డులు ఏమైనా మంజూరు చేశారా.. నీతివంతంగా రేషన్ కార్డులను మంజూరు చేయలేదా ఒకవేళ నీతివంతంగానే రేషన్ కార్డులు మంజూరు చేసినట్లయితే వైట్ రేషన్ కార్డు ఉన్న వాళ్ళ దరఖాస్తులను ఎందుకు రిజెక్ట్ చేశారని ప్రశ్నించారు. రామగుండం ఎమ్మెల్యే మానసిక స్థితి సరిగా లేదని వారు ఆరోపించారు. రామగుండంలో గొప్పగా అభివృద్ధి చేస్తున్నానని అభివృద్ధితో ప్రతిపక్షాల నోట్లు మూయిస్తానని 1000 కోట్లు 1200 కోట్లు తీసుకొచ్చి అభివృద్ధి చేస్తున్న అనే రామగుండం ఎమ్మెల్యే అభివృద్ధి అంటే ఏమిటో తెలుసుకోవాలని హితవు పలికారు. అభివృద్ధి అంటే రోడ్లు కూలగొట్టడం కాదని, సర్వీస్ రోడ్డు పేరిట టోల్ గేట్ వాళ్లను బ్లాక్ మెయిల్ చేయడం కాదని, బూడిద అమ్ముకోవడం కాదని, కార్మికుల పేరిట ఓసి పై కాంట్రాక్టర్లను బెదిరించి డబ్బులు దండుకోవడం కాదని, అతుకుల బొంతలాగా 10 ఫీట్ల తారు రోడ్డు 10 ఫీట్ల సిమెంట్ రోడ్డుతో గొప్పగా అభివృద్ధి చేస్తున్నానని అనుకోవడం చోద్యంగా ఉందని ఒకసారి తన మానసిక స్థితిపై చెక్ చేయించుకోవాలని హితవు పలికారు. అవినీతి గురించి గురించి మాట్లాడుతుంటే కాంగ్రెస్ కార్పొరేటర్లే మిమ్మల్ని ఎద్దేవ చేస్తున్నారని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ కార్పొరేటర్ తోకల రమేష్, బిజెపి నాయకులు గుండెబోయిన భూమయ్యా, దిగే యాదగిరి, శ్రీనివాస్ సిపిఐ నాయకులు శనిగరపు చంద్రశేఖర్, రాణవేణి సుధీర్ కుమార్, పోతరాజు నాగరాజు, కమలాస్ తదితరులు ఉన్నారు.

చలో కరీంనగర్



ముస్తాబాద్ నవంబర్ 19 (జనం సాక్షి)ఈనెల 29 న కరీంనగర్ లో జరిగే దీక్ష దివాస్ కార్యక్రమం సందర్భంగాముస్తాబాద్ మండల కేంద్రంలో వాల్ రైటింగ్ ప్రారంభించారు ముస్తాబాద్ తోపాటు అన్ని గ్రామాలలో వాల్ రైటింగ్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు, మళ్లీ కెసిఆర్ ఏ ముఖ్యమంత్రి కావాలని యావత్ ప్రజలు కోరుతున్నట్లు తెలిపారు పట్టణ అధ్యక్షులు ఎద్దండి నరసింహారెడ్డి, బిఆర్ ఎస్ పార్టీ నాయకులు,ఈ కార్యక్రమంలో ముస్తాబాద్ మండల బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు భోంపెల్లి సురేందర్ రావు,ముస్తాబాద్ పట్టణ అధ్యక్షులు ఏద్దండి నర్సింహా రెడ్డి, బిఆర్ ఎస్ పార్టీ మాజీ పట్టణ అధ్యక్షులు రాచమడుగు సంతోష్ రావు, పార్టీ నాయకులు చెవుల మల్లేశం యాదవ్, మాజీ సర్పంచ్ నల్ల నర్సయ్య, మాజీ కో అప్షన్ సభ్యులు అన్వర్, పార్టీ నాయకులు పుల్లూరు శ్రీనివాస్, బాలయ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

ఇందిరా గాంధీ జయంతి వేడుకల్లో పాల్గొన్న వీకే వినయ్ కుమార్

విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన సర్పంచ్,ఏఎంసీ చైర్మన్



ఇల్లంతకుంట, నవంబర్ 19 (జనం సాక్షి):భారత మాజీ ప్రధాని దివంగత శ్రీమతి ఇందిరా గాంధీ జయంతి వేడుకలను బుధవారం ఇల్లంతకుంట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరా గాంధీ విగ్రహానికి గౌరవ సర్పంచ్ మామిడి రాజుతో కలిసి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంతగిరి సాహిత్య వినయ్ కుమార్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ ఒగ్గు రమేష్, మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అంతగిరి బాలపో చయ్య, యువజన సంఘాల అధ్యక్షుడు రేగుల కార్తీక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బడుగు లింగం, మైనార్టీ మండల అధ్యక్షుడు జమాల్, బద్దం హన్మంతరెడ్డి, గుండేటి రాజు తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదల కుటుంబాల వైద్యానికి ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతగానో ఉపయోగపడుతుంది

సర్పంచ్ గడ్డం రచన, మధుకర్



తంగళ్ళపల్లి,నవంబర్ 19,జనం సాక్షి.తంగళ్ళపల్లి మండలం ఇందిరమ్మ కాలనీలో సర్పంచ్ గడ్డం రచన,మధుకర్ ఆధ్వర్యంలో సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిరుపేద కుటుంబాల వైద్యానికి ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఇందిరమ్మ కాలనీ గ్రామానికి చెందిన అల్వాల అక్షిత కు 22 వేల రూపాయలు, అలవేణి లక్ష్మికి 17వేల 500 రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందించడం జరిగిందని వెల్లడించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి కి, జిల్లా అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ కు, మండల అధ్యక్షుడు మునిగేల రాజుకు గ్రామ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కొంపెల్లి శ్యామ్, ఉప సర్పంచ్ కొండ శ్రీకాంత్, వార్డు సభ్యులు మందాటి శారద, శ్రీరామ్ నరేష్, రంగయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



సీసీ డ్రైనేజ్ ను ప్రారంభించిన సర్పంచ్

బాల్కొండ న్యూస్ 19 నవంబర్ (జనంసాక్షి)

జలాల్పూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ గుండేటి మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో వీకర్ సెక్షన్లో నూతనంగా సిసి డ్రైన్లు ప్రారంభించడం జరిగినది ఇట్టి కార్యక్రమంలో ఉప సర్పంచ్ మూగబోజన్న వార్డ్ సభ్యులు శుద్ధపల్లి గంగు రవీందర్, పేట్ల గంగు గంగారం, రాటం సాగర్, గుండు పెద్ద రాజేందర్,కుంట శేఖర్,ఉల్లెంగ లక్ష్మీ గ్రామపంచాయతీ కార్యదర్శి గుండా దేవేందర్ కారోబార్ వేణుగోపాల్ మరి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

రాజ్యాంగ విలువలపై విద్యార్థులకు అవగాహన

తెలంగాణ యూనివర్సిటీలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఆన్లైన్ క్విజ్

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 19 (జనంసాక్షి):

రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ యూనివర్సిటీ సైన్స్ కళాశాలలో జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) యూనిట్?ఎ ఆధ్వర్యంలో ఆన్లైన్ క్విజ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖకు చెందిన MY Bharat, MyGov సంయుక్తంగా నిర్వహిస్తున్న రాజ్యాంగ దినోత్సవ క్విజ్?2026లో భాగంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాణ చరిత్ర, రాజ్యాంగ పీఠిక, ప్రాథమిక హక్కులు, ప్రాథమిక విధులు, ప్రజాస్వామ్య విలువలు, ఓటు హక్కు తదితర అంశాలపై ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు అవగాహన కల్పించారు.ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ అహ్మద్ అబ్దుల్ హలీమ్ ఖాన్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాది అని పేర్కొన్నారు. ప్రతి పౌరుడు రాజ్యాంగం కల్పించిన హక్కులతో పాటు తన బాధ్యతలను కూడా తెలుసుకోవాలని సూచించారు. న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం వంటి రాజ్యాంగ ఆదర్శాలను యువత ఆచరణలో పెట్టాలని, ప్రజాస్వామ్య బలోపేతానికి బాధ్యతాయుత పౌరులుగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొని ఆన్లైన్ క్విజ్‌ను విజయవంతం చేశారు.





మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి భూమి పూజ

లింగంపేట్ నవంబర్ 19(జనం సాక్షి)

లింగంపేట్ గ్రామపంచాయతీ పరిధిలో గురువారం లింగంపేట్ మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు.గ్రామ సర్పంచ్ కొండ రవీందర్ , ఉప సర్పంచ్ ప్రసాద్ , లింగంపేట్ సొసైటీ చైర్మన్ నారా గౌడ్ చేతుల మీదుగా టెంకాయ కొట్టి భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళ సాదరికతకు నిదర్శనం అన్నారు. మహిళా సంఘాల అభివృద్ధి కోసం సంఘాల కార్యక్రమాలు కార్యకలాపాలు సంఘాల బలుపేతనం చేయడం చేయడమే లక్ష్యంగా దోహదపడుతుందన్నారు.మహిళా సంఘ భవనం నిర్మాణం చేపట్టడం వల్ల మహిళలు ఒక్క అడుగు ముందుకు వేసినట్లున్నారు.ఈ కార్యక్రమంలో ఏపిఎం వినోద్ కుమార్ కార్యదర్శి శ్రావణ్ , సి సి గంగరాజు , సొసైటీ డైరెక్టర్లు, మండల కాంగ్రెస్ నాయకులు అబ్దుల్ వాహబ్, ఆకుల సంగయ్య, రైతు కమిటీ అధ్యక్షులు రాజారాం బాలయ్య సింగిల్ విండో డైరెక్టర్ లక్ష్మీనారాయణ, వార్డు సభ్యులు రాజు గ్రామపంచాయతీ కార్యవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు, లింగంపేట్ గ్రామ సంఘాల అధ్యక్షులు, వివో ఎస్ మరియు మహిళా సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు.

క్రీడలు శరీర దారుఢ్యం వ్యక్తిత్వ వికాసానికి తోడ్పడతాయి

తెలంగాణ యూనివర్సిటీ రిజిస్ట్రార్ యం. యాదగిరి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 19 జనంసాక్షి: తెలంగాణ యూనివర్సిటీ లో కబడ్డీ విమెన్ టోర్నీ కం సెలెక్షన్స్ ను నిర్వహించా మని వర్సిటీ స్పోర్ట్స్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ డా. బి. ఆర్. నేత తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య యం. యాదగిరి , అతిథిగా డైరెక్టర్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ డా. జి. బాలకిషన్ హాజరై టోర్నమెంట్ ను ప్రారంభించారు. ఈ టోర్నమెంట్ లో నిజామాబాద్, కామరెడ్డి జిల్లాల నుండి 10 కళాశాలల జట్లు పాల్గొనగా విన్నర్ గా నిలిచిన జి. జి కాలేజ్ మరియు రన్నర్ గా నిలిచిన టి జి ఆర్ ఎస్ కామారెడ్డి జట్లకు ట్రోఫీ మోడల్స్ మరియు సర్టిఫికెట్స్ ప్రదానం చేశారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య యం. యాదగిరి మాట్లాడుతూ క్రీడలు రెగ్యులర్ గా ప్రాక్టీస్ చేయడం ద్వారా శారీరక ధరుడ్యనీ మరియు వ్యక్తిత్వ వికాసం పెంపొందుతుందని తెలిపారు. సెలెక్టైన క్రీడా కారులు సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ కబడ్డీ విమెన్ టోర్నమెంట్ 7-11 డిసెంబర్ 2026 వరకు కృష్ణ యూనివర్సిటీ ఎ.పి. లో తెలంగాణ యూనివర్సిటీ టీం గా పాల్గొంటారని, అందులో మంచి ప్రతిభ కనబరిచి యూనివర్సిటీ కి మంచి పేరు, ఖ్యాతి ని తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వివిధ కళాశాలల ఫిజికల్ డైరెక్టర్స్ ప్రో. బాలమణి, డా. రమాదేవి, రూప, పూజ, సౌజన్య ఆర్గనైజింగ్ సెక్రెటరీ డా. బి. ఆర్. నేత జూనియర్ అసిస్టెంట్ జాదవ్ నరేష్ మరియు క్రీడాకారుల పాల్గొన్నారు.



సహకార సంఘం ఏర్పాటు

సిరికొండ నవంబర్ 19(జనంసాక్షి):

పెద్ద వాల్గోట్ గ్రామంలో కొత్తగా ప్రత్యేక సొసైటీగా ఏర్పాటు చేసినందుకు పెద్ద వాల్గోట్ సర్పంచ్ పిట్ల వనిత నర్సింగ్. ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి. వ్యవసాయ శాఖ మంత్రి. ఎమ్మెల్యే భూపతిరెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. సహకార సంఘం ఏర్పాటుతో ఎమ్మెల్యే భూపతిరెడ్డి కృషి మరువలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కిషన్ కేత్ అధ్యక్షులు నర్సారెడ్డి. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రోడ్ల గోవర్ధన్ రెడ్డి. డిసిసి కార్యదర్శి గొల్ల ఎర్రన్న. ఏఎంసి డైరెక్టర్ ముత్తన్న. చిన్న వాల్గోట్ సర్పంచ్ గణేష్. సర్పంచులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

యాచారం పాఠశాల విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్‌ల పంపిణీ

చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి : విద్యాశాఖ అధికారులు



సదాశివనగర్, నవంబర్ 19 (జనంసాక్షి):

సదాశివనగర్ మండలం యాచారం గ్రామంలోని ఎం.పి.పి.ఎస్. పాఠశాలలో విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్‌ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మండల విద్యాశాఖ అధికారి యోసెఫ్, కాంప్లెక్స్ ప్రధానో పాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్‌లను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులు విద్యతో పాటు క్రీడలపై కూడా ఆసక్తి పెంపొందించుకోవాలని సూచించారు. క్రీడల్లో పాల్గొనడం ద్వారా శారీరక ఆరోగ్యంతో పాటు క్రమశిక్షణ, ఆత్మ విశ్వాసం, జట్టుగా పనిచేసే నైపుణ్యం అలవడతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వితిన్ గౌడ్, ప్రీ-ప్రైమరీ ఇన్‌స్ట్రక్టర్ నేమలి ఐశ్వర్య, ఆయా నర్సవ్వ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పార్టీలో క్రమశిక్షణ చర్యలు ఉండవా..?

రెండు నాలుకల ధోరణి సబబేనా..

ఆర్మూర్,నవంబర్ 19(జనంసాక్షి):

ఆడు మగాడ్రా బుజ్జి అనే పదం కౌన్సిలర్ రేసులో ఉండి పోటీ చేసి గెలవకపోయినా సూట్ అవుతుందని ఆర్మూర్ లో జోరుగా ప్రచారం జరుగుతుంది.ఆర్మూర్ మున్సిపల్ పరిధిలో ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో వారి కుటుంబ సభ్యులు ఒక వార్డు నుండి బిజెపి తరఫున ఎన్నికల బరిలో నిలిచారు.కాంగ్రెస్ నుండి కౌన్సిలర్ టికెట్ దక్కకపోవడంతో బిజెపి వైపు చూపులు మళ్లించి టికెట్ పొంది పరాజయం పాలయ్యాడు.ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు ఆర్మూరు పట్టణంలో కమిటీ చైర్మన్ గా బాధ్యతలను కొనసాగిస్తున్నాడు.పార్టీలు ఏవైనా రెండు నాలుకల ధోరణిని కొనసాగిస్తున్న వారిపై చర్యలకు సంసిద్ధమవుతుంది.ఆర్మూర్ మున్సిపల్ ఎన్నికల్లో ఈ తతంగం అంతా తెలిసిన ఇటు బిజెపి నేత,అటు కాంగ్రెస్ నేత క్రమశిక్షణ రిత్య చర్యలు తీసుకోకుండా కాలం వెళ్లదీస్తున్నారు.రాజకీయ పార్టీలు తమ నియమ నిబంధనలను ఉల్లంఘించిన లేదా పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన నాయకులపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటాయి.తప్పు తీవ్రతను బట్టి నాయకుడిని పార్టీ పదవుల నుండి తప్పించడం, తాత్కాలికంగా సస్పెండ్ చేయడం లేదా పార్టీ నుండి శాశ్వతంగా బహిష్కరించడం వంటి చర్యలు పార్టీలు తీసుకుంటాయి.ఆ.. చైర్మన్ పై ఏలాంటి చర్యలు లేకుండానే బిజెపి,కాంగ్రెస్ నేతలు మౌనం వహిస్తున్నారు. ఇలాంటి మౌనం పార్టీ ప్రతిష్ట ను దిగదార్చుతుంది.మరొకరు ఇలాంటి తప్పిదాలకు పాల్పడకుండా ఉండాలంటే క్రమశిక్షణ చర్యలు తప్పనిసరిగా ఉండాలి.మరి ఇలాంటి వారిపై క్రమశిక్షణ కొరడా తీసుకుంటారా లేదా అనేది వేచి చూడాలి.

రాజ్యాంగ విలువల పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత

(ఎన్ఎస్ఎస్) ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సీహెచ్. శ్రీనివాస్

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 19 జనంసాక్షి: తెలంగాణ విశ్వవిద్యాలయంలో జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) యూనిట్-ఎ ఆధ్వర్యం లో గురువారం ఓల్డ్ బాయ్స్ హాస్టల్‌లో 'మై భారత్ రాజ్యాంగ దినోత్సవ ఆన్‌లైన్ క్విజ్' కార్యక్రమాన్ని నిర్వహించారు. భారత రాజ్యాంగ ప్రాముఖ్యత, ప్రజాస్వామ్య విలువలు, పౌరుల ప్రాథమిక హక్కులు, విధులపై విద్యార్థుల్లో అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని ఔరా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం దేశ ప్రజాస్వామ్యానికి మూలస్తంభమని, రాజ్యాంగం కల్పించిన హక్కులను అనుభవించడంతో పాటు పౌరులుగా తమ విధు లను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని సూచించారు. స్వేచ్ఛ, సమానత్వం, సామాజిక న్యాయం, సౌభ్రాతృత్వం వంటి రాజ్యాంగ ఆదర్శాలను యువత ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. ఆన్‌లైన్ క్విజ్ వంటి వినూత్న కార్యక్రమాలు యువతలో రాజ్యాంగ పరిజ్ఞానాన్ని పెంపొందించడంతో పాటు చైతన్యవంతమైన, బాధ్యతాయుత పౌరులుగా తీర్చిదిద్దేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు మనోహర్, విష్ణు, మణిదీప్, చలమాణికంత్, పృథ్వీ, రుషేందర్, వినీల్, రాము, ప్రవీణ్, రితేష్, మనీష్, గణేష్, సంజయ్ తదితరులు పాల్గొన్నారు.



రైతులకు మెరుగైన సేవలు అందించాలి



ఎడపల్లి, నవంబర్ 19 (జనంసాక్షి) :
రైతులకు మెరుగైన సేవలు అందించినప్పుడే సహకార సంఘాల మనుగడ సాధ్యమవు తుందని ఆ దిశగా నూతన సహకార సంఘం పాలకవర్గ సభ్యులు చొరవ చూపాలని ఎడపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పులి శ్రీనివాస్ రావు స్పష్టం చేశారు. గురువారం ఎడపల్లి సహకార సంఘం చైర్మన్ గాంధారి హనుమంత్ రెడ్డి పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు పులి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ, బోధన్ ఎమ్మెల్యే ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి రైతులకు పెద్దపీట వేయడంతోపాటు వారి అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడడం జరుగుతుందన్నారు. ఈ మేరకు సహకార సంఘాలకు నూతన పాలకవర్గం నియామకంలో బోధన్ ఎమ్మెల్యే ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించి నూతన కమిటీలను ఎంపిక చేయడం జరిగిందని ఆయన స్పష్టం చేశారు. సహకార సంఘాలు రైతుల అభివృద్ధి కోసం పాటుపడడంతో పాటు నూతన శాస్త్రీయ విధానాలపై దృష్టి సారించి సహకార సంఘాలను అభివృద్ధి బాటలో పయనించే విధంగా కృషి చేయాలని పులి శ్రీనివాస్ రావు కోరారు. అనంతరం సహకార సంఘం చైర్మన్ గాంధారి హనుమంతు రెడ్డి మాట్లాడుతూ, నాపై నమ్మకం ఉంచి సహకార సంఘం చైర్మన్ గా పదవి అందించిన బోధన్ ఎమ్మెల్యే ప్రభుత్వ

మండల పార్టీ అధ్యక్షులు పులి శ్రీనివాస్ రావు పదవి బాధ్యతలు చేపట్టిన చైర్మన్ హన్మంత్ రెడ్డి

సలహాదారు సుదర్శన్ రెడ్డి ఎడపల్లి మండల కాంగ్రెస్ నాయకులకు రుణపడి ఉంటానని, సంఘం అభివృద్ధి కోసం పాలకవర్గ సభ్యులు, రైతులు ప్రజా ప్రతినిధుల సహకారంతో ముందుకు సాగుతానని చైర్మన్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం కార్యదర్శి రాజారాం, ఎడపల్లి సర్పంచ్ కందగట్ల రామచందర్, ఉప సర్పంచ్ మచ్చూర్ గంగాధర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బిల్ల రామ్మోహన్, మండల వ్యవసాయ శాఖ అధికారి సిద్ధి రామేశ్వర్, మాజీ సహకార సంఘం చైర్మన్ పోల మల్కారెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు రజిత, యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి సంజయ్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎజాజ్, డైరెక్టర్లు ధమ్మారెడ్డి, దేరడి లావణ్య అబ్బరెడ్డి, ఐటీ సాయరెడ్డి, రాజాగౌడ్, నరేందర్ రెడ్డి, సరిదాస్, స్వరాజ్ గౌడ్, పేద్దులు, కొండ్ర గంగమని, బాలా గౌడ్, ఎర్ర అబ్బయ్య, గ్రామస్తులు ఆకుల శ్రీనివాస్, రాజేరెడ్డి, దూస గంగాధర్, పడిదం కృష్ణా రెడ్డి, సిబ్బంది ప్రభాకర్ గౌడ్, గంగాధర్, బాలు,జగన్, శ్రీనివాస్, రైతులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సభతో బావ, బామ్మర్ది కి వణుకు

రోడ్డు కార్పొరేషన్ చైర్మన్ రామ్ రెడ్డి

ముస్తాబాద్ నవంబర్ 19(జనం సాక్షి)



ప్రజా సంక్షేమే లక్ష్యంగా ఇందిరమ్మ భరోసా పథకానికి శ్రీకారం ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంతో నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేద్దాం రోడ్డు కార్పొరేషన్ చైర్మన్ రామ్ రెడ్డి అన్నారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలు స్వచ్ఛందంగా ముఖ్యమంత్రి బహిరంగ సభకు రావడానికి సిద్ధంగా ఉన్నారు, అభివృద్ధిని చూసి హరీష్ రావు కేటీఆర్ ఓర్వలేక ఆరోపణలు చేయడం మానుకోవాలని సూచించారు. సిరిసిల్ల ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ సిద్దిపేట భారీ బహిరంగ సభ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభ అంటేనే బావ బామ్మర్ది కి వణుకు పుడుతుంది. రెండు జిల్లాలలో ప్రజలు నిలువెల్ల ముంచి విదేశాలలో కంపెనీలు పెట్టి తెలంగాణ ప్రజల సొమ్ముతో హైదరాబాద్ పెద్ద పెద్ద హోటళ్లు, రెస్టారెంట్లు ఉన్నాయి అది ఎవరి సొమ్ము ఇంకా దోచుకున్నది చాలదని మళ్లీ కేసీఆర్ రావాలి అంటూ గ్రామ గ్రామాన తిరుగుతూ ప్రజలను మళ్లీ మోసం చేయడానికి ఊరు ఊరు తిరుగుతున్నారు బావ బామ్మర్ది, ఇకనైనా బుద్ధి తెచ్చుకొని ప్రజల కోసం పనిచేయడం అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏళ్ల బాల్ రెడ్డి, పోద్వేల్ వ్యవసాయం మార్కెట్ చైర్మన్ అరుట్ల మహేష్ రెడ్డి, ఎన్ ఎస్ యు జిల్లా అధ్యక్షులు భాను ప్రకాష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గజ్జల రాజు, మాజీ సర్పంచ్ కరుణాకర్, ఉపసర్పంచ్ తాళ్ల విజయ్ రెడ్డి, గుండెలీ శ్రీనివాస్ గౌడ్, మిరుదొడ్డి భాను, కాంగ్రెస్ కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

నాగన్ పల్లిలోభూభారతి రీ సర్వేను పరిశీలించిన ఆర్డీవో

బోధన్, నవంబర్ 19 (జనంసాక్షి) :



బోధన్ మండలం నాగన్ పల్లి గ్రామంలో జరుగుతున్న భూభారతి రీ సర్వేను గురువారం బోధన్ ఆర్డీవో విజయ కుమారి పరిశీలించారు. ఈ మేరకు రైతుల సరిహద్దులను పక్కాగా గుర్తించడంతోపాటు భవిష్యత్తులో హద్దులు గాని ఇతర అంశాలలో ఎలాంటి వివాదాలు తలెత్తకుండా ఉండేందుకు ప్రభుత్వం భూభారతి రీసర్వేను చేపట్టడం జరిగిందన్నారు. సర్వే అధికారులు వచ్చినప్పుడు రైతులు తమ పొలాలను చూపించాలని తద్వారా మెరుగైన ఫలితం వస్తుందని అంతేకాకుండా రైతులు తమ పొలం కొలతలను పక్కాగా తెలుసుకునే అవకాశం ఉంటుందన్నారు. గైర్హాజరు అయ్యే రైతులు భవిష్యత్తులో పలు ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందని అందువల్ల ప్రతి ఒక్కరూ సర్వేలో పాల్గొని తమ పొలాల హద్దులను పక్కాగా చూసుకోవాలని ఆర్డీవో విజయ కుమారి కోరారు. ఈ కార్యక్రమంలో నాగన్ పల్లి సర్పంచ్ మచ్చూర్ వినోద్ కుమార్, తాసిల్దార్ విటల్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రావు, కార్యదర్శి అజారుద్దీన్ గ్రామస్తులు, సర్వే అధికారులు పాల్గొన్నారు.

మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి వేడుకలు

సైదాపూర్ నవంబర్ 19(జనం సాక్షి)

సైదాపూర్ మండల కేంద్రంలో స్వర్గీయ భారత మాజీ ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధీ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చాడ కొండాల్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా అను చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు అనంతరం చాలా కొండాల్ రెడ్డి మాట్లాడుతూ స్వర్గీయ ఇందిరా గాంధీ జీవిత ప్రస్థానం, దేశానికి వారు అందించిన సేవలను గుర్తుచేసుకున్నారు. ఎన్నో సవాళ్లు, వ్యక్తిగత జీవితంలో ఎదురైన కష్టాలను అధిగమిస్తూ దేశ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించిన ఇందిరా గాంధీ భారతదేశ చరిత్రలో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారని పేర్కొన్నారు. మహిళల సాధికారత, సామాజిక న్యాయం, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి వంటి అంశాలపై వారి పాలనలో తీసుకున్న చర్యలను ఈ సందర్భంగా ప్రస్తావించారు.ఈ కార్యక్రమంలో పి ఎ సి ఎస్ సైదాపూర్ అధ్యక్షులు కొత్త తిరుపతి రెడ్డి వెన్నంపల్లి పిఎసిఎస్ అధ్యక్షులు పంతంగి రవీందర్ గౌడ్ సర్పంచులు మునిగంటి స్వప్న-సంతోష్, మునిపాల సునీత-రవి, రాయిశెట్ట చంద్రయ్య సీనియర్ నాయకులు గుండారపు శ్రీనివాస్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాజ్ కుమార్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సాయి, సోషల్ మీడియా అసెంబ్లీ కో-ఆర్డినేటర్ అజయ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, సొసైటీ డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, సోషల్ మీడియా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...





మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం రూ., 17 వేలు చెల్లించాలి

వంటకు అవసరమైన నిత్యవసర సరుకులు ప్రభుత్వమే సరఫరా చేయాలి

విద్యా వనరుల కేంద్రంలో వినతి పత్రం అందజేత మండల అధ్యక్షురాలుబోల్లపల్లి రజిత

రామగిరి జనం సాక్షి :
మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం 17000 చెల్లించాలని అలాగే వంటకు అవసరమైన నిత్యవసర సరుకులు ప్రభుత్వమే సరఫరా చేయాలని రామగిరి మండల మధ్యాహ్న భోజన కార్మికుల అధ్యక్షురాలు బొల్లాపల్లి రజిత డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన కార్మికుల డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ ఈనెల 21న జిల్లాలోని 14 మండలాల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని నిలిపివేస్తూ కలెక్టరేట్ ముట్టడి మేరకురామగిరి మండలం విద్యా వనరుల కేంద్రంలో గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షురాలు రజిత మాట్లాడుతూ 24 ఏళ్లుగా పని భారం పెరుగుతున్న కార్మికులకు నెలకు 3 వేలు గౌరవ వేతనం చెల్లిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అల్పాహారం మధ్యాహ్న భోజనం వడ్డించే బాధ్యతలు అప్పగించిన అదనపు పారితోషకం ఇవ్వడంలేదని అన్నారు. హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం కనీస వేతనం 17 వేలు చెల్లించాలని వంటకు అవసరమైనని నిత్యవసర వస్తువులు గ్యాస్ ,కోడిగుడ్లుప్రభుత్వమే సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షురాలు వరలక్ష్మి, బొల్లపల్లి లక్ష్మి, స్వరూప ,భాగ్యలక్ష్మి, విమల, వసంత, లక్ష్మి, విజయలక్ష్మి, అనిత, తదితరులు పాల్గొన్నారు.

పాండిచ్చేరికి వాణి విద్యార్థిని..

జాతీయస్థాయి ప్రదర్శనకు జస్వీ ఎంపిక

రామగిరి జనం సాక్షి :



జాతీయ స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు సెంటినరీ కాలనీలోని వాణి సెకండరీ పాఠశాల లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని వి. జస్వీ ఎంపికైంది. డిసెంబర్ 14 నుంచి 19వ తేదీ వరకు పాండిచ్చేరిలో నిర్వహించనున్న 53వ జాతీయ స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో ఆమె తన ప్రాజెక్టును ప్రదర్శించనుంది. ఈ సందర్భంగా విద్యార్థిని ఎంపిక కావడంపై పాఠశాల యాజమాన్యం హర్షం వ్యక్తం చేసింది. విద్యార్థిని జస్వీతో పాటు ఆమెకు మార్గదర్శకత్వం వహించిన ఉపాధ్యాయుడు కౌండిన్య ను ట్రినిటీ విద్యాసంస్థల వ్యవస్థాపకులు దాసరి మనోహర్ రెడ్డి అభినందించారు. తెలంగాణ రాష్ట్రం నుంచి ఎంపికైన ప్రాజెక్టుల్లో వాణి సెకండరీ పాఠశాల విద్యార్థిని ప్రాజెక్టు కూడా చోటు సంపాదించడం గర్వకారణమని ఆయన పేర్కొన్నారు. జాతీయ స్థాయి ప్రదర్శన లో జస్వీ ప్రతిభ కనబరిచి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ట్రినిటీ విద్యాసంస్థల చైర్మన్ దాసరి ప్రశాంత్ రెడ్డి, డైరెక్టర్ దాసరి మమత రెడ్డి, వాణి సెకండరీ పాఠశాల ప్రిన్సిపాల్ ప్రియదర్శిని, బాపిరెడ్డి, పీఈటీ బుద్దుల తిరుపతి యాదవ్ తదితరులు విద్యార్థిని జస్వీని, మార్గదర్శక ఉపాధ్యాయుడిని అభినందించారు.

తెలంగాణ దీక్షా దివస్ స్ఫూర్తి సభకు

భారీగా తరలిరావాలి

20న కాశిపల్లిలో సన్నాహక సమావేశం..

రామగుండం మాజీ ఎమ్మెల్యే చందర్..



గోదావరిఖని, జనంసాక్షి :
తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ చేపట్టిన అమరణ నిరాహార దీక్షను పురస్కరించుకొని ఈ నెల 29న కరీంనగర్ లోని అలుగునూరు చౌరస్తా సమీపంలో నిర్వహించనున్న తెలంగాణ దీక్షా దివస్ స్ఫూర్తి సభకు రామగుండం నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ఉద్యమకారులు పెద్ద సంఖ్యలో తరలి రావాలని మాజీ ఎమ్మెల్యే, రామగుండం బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కోరుకంటి చందర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సభకు సంబంధించిన సన్నాహక సమావేశాన్ని ఈ నెల 20వ తేదీ శుక్రవారం ఉదయం 10 గంటలకు కాశిపల్లిలోని శ్రీమయి లగ్జరీ హాల్‌లో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మాజీ పార్లమెంట్ సభ్యుడు బాల్క సుమన్ హాజరుకానున్నట్లు వెల్లడించారు. 2009 నవంబర్ 29న తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ చేపట్టిన అమరణ నిరాహార దీక్ష ఉద్యమ చరిత్రలో కీలక ఘట్టమని పేర్కొన్నారు. 'తెలంగాణ వచ్చుడా.. కేసీఆర్ చచ్చుడా' అనే నినాదంతో సాగిన ఆ దీక్ష తెలంగాణ ఉద్యమానికి కొత్త ఊపు నిచ్చిందని తెలిపారు.ఈ సన్నాహక సమావేశానికి రామగుండం నియోజకవర్గంలోని ప్రస్తుత, మాజీ ప్రజాప్రతినిధులు, సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, జడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, సహకార సంఘాల చైర్మన్లు, డైరెక్టర్లు, బీఆర్ఎస్ పట్టణ, మండల, డివిజన్, గ్రామ కమిటీల నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, టీబీజీకేఎస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు హాజరుకావాలని కోరారు.ఈ సమావేశంలో దీక్షా దివస్ సభకు తరలివెళ్లే ఏర్పాట్లు, కార్యాచరణపై చర్చించి, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుకంటి చందర్ విజ్ఞప్తి చేశారు.

దీక్షా దివస్ సభను విజయవంతం చేయాలి

బీఆర్ఎస్ శ్రేణులకు మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పిలుపు



శంకరపట్నం, నవంబర్ 19, జనంసాక్షి:
తెలంగాణ మలిదశ ఉద్యమంలో కేసీఆర్ చేపట్టిన నిరాహార దీక్ష, ఆయన అరెస్టుకు నిరసనగా ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిన చారిత్రక ఘట్టాన్ని స్మరించుకుంటూ ఈ నెల 29న అలుగునూరులో నిర్వహించనున్న దీక్షా దివస్ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని మానకొండూరు మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ బీఆర్ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గురువారం శంకరపట్నం మండలం కేంద్రంలో పార్టీ కార్యకర్తలతో సన్నాహక సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రసమయి బాలకిషన్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ చేసిన పోరాటం, త్యాగాలను ప్రజలకు గుర్తు చేసేలా దీక్షా దివస్ సభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 29న అలుగునూరులో జరిగే సభకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరుకానున్న నేపథ్యంలో నియోజకవర్గంలోని ప్రతి గ్రామం నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఉద్యమకారులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు. సభ విజయవంతానికి గ్రామస్థాయిలో సమన్వయంతో పనిచేసి ప్రజలను సమీకరించాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంట మహిపాల్, మాజీ జెడ్పీటీసీలు లింగంపల్లి శ్రీనివాసరెడ్డి, సంజీవరెడ్డి, సర్పంచులు రాజు, మహేష్, కరీంనగర్ జిల్లా ఉపసర్పంచుల ఫోరం అధ్యక్షుడు ఆకుబత్తిని విజయ్ కుమార్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అన్ని గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి

- రైతులు పండించిన ప్రతి గింజను నిర్లక్ష్యం లేకుండా కొనుగోలు చేయాలి

- ఓసీ జేఏసీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, బీఆర్ఎస్ నాయకురాలు పూసల ప్రభావతి రెడ్డి డిమాండ్

హుజూరాబాద్, నవంబర్ 19 (జనంసాక్షి):
హుజూరాబాద్ కేంద్రంతో పాటు మండల పరిధిలో అన్ని గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం వెంటనే ప్రారంభించి, రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని ఎలాంటి జాప్యం, నిర్లక్ష్యం లేకుండా పూర్తిస్థాయిలో కొనుగోలు చేయాలని ఓసీ జేఏసీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, బీఆర్ఎస్ నాయకురాలు పూసల ప్రభావతి రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ప్రభావతి రెడ్డి మాట్లాడుతూ... రైతులు ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చి, పెట్టుబడులు పెట్టి పండించిన ధాన్యాన్ని విక్రయించుకునేందుకు కొనుగోలు కేంద్రాల వద్ద ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడటం బాధాకరమన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి మండలంలోని అన్ని గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని కోరారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన టార్పాలిన్లు, గన్నీ సంచులు, తూకం యంత్రాలు, ఇతర మౌలిక సదుపాయాలను అందుబాటులో ఉంచాలని కోరారు.
ధాన్యం కొనుగోళ్లలో ఎలాంటి అక్రమాలు, కోతలు, జాప్యాలకు తావులేకుండా అధికారులు పారదర్శకంగా వ్యవహరించాలని అన్నారు. తేమ శాతం పేరుతో రైతులను ఇబ్బందులకు గురిచేయకుండా ప్రభుత్వ నిబంధనల ప్రకారం ధాన్యాన్ని కొనుగోలు చేయాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించిన డబ్బులను కూడా రైతుల ఖాతాల్లో వెంటనే జమ చేయాలని డిమాండ్ చేశారు. రైతుల సంక్షేమమే దేశ సంక్షేమమని, రైతులకు అన్యాయం జరిగితే



చూస్తూ ఊరుకునేది లేదని ప్రభావతి రెడ్డి స్పష్టం చేశారు. రైతుల సమస్యలను అధికారులు తక్షణమే పరిష్కరించి వారికి అండగా నిలవాలని కోరారు.



కార్తీక శోభతో విరాజిల్లిన పాంబండ క్షేత్రం

కన్నులపండువగా సామూహిక సత్యనారాయణ వ్రతాలు

చిగురుమామిడి నవంబర్ 19(జనంసాక్షి):
కార్తీక మాస పర్వదినాన్ని పురస్కరించుకొని పాంబండ పంచముఖ ఆంజనేయ పీఠం ఆధ్వర్యంలోని శ్రీ స్వయంభు పాంబండ పంచముఖ ఆంజనేయ స్వామి వారి పుణ్యక్షేత్రం భక్తజన సంద్రంగా మారింది.పీఠం వ్యవస్థాపకులు శ్రీశ్రీశ్రీ పూజ్య గురు హామేష్ స్వామిజీ ఆధ్వర్యంలో ఆలయ ప్రాంగణంలో సామూహిక శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి వారి వ్రతాలను అత్యంత శాస్త్రోక్తంగా, వైభవపేతంగా నిర్వహించారు.?లోకకల్యాణార్థం నిర్వహించిన ఈ వ్రతాలలో పాల్గొనేందుకు చిగురుమామిడి,హుస్నాబాద్, కోహెడ, సైదాపూర్, హుజురాబాద్ మండలాలతో పాటు కరీంనగర్, సిద్దిపేట,వరంగల్ జిల్లాల నుండి దంపతులు,భక్తులు భారీ ఎత్తున విచ్చేశారు.వేదమంత్రోచ్ఛారణల మధ్య సాగిన ఈ పూజలతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో విచ్చేసిన భక్తులందరికీ అన్నప్రసాద వితరణ చేశారు.

మాలలకు మద్దతుగా బీజేపీ..

గంభీరావుపేట, నవంబర్ 19 జనంసాక్షి
మాలలు, మరో 26 ఎస్సీ కులాలకు రిజర్వేషన్లలో న్యాయం చేయాలని కోరుతూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావు సీఎం రేవంత్ రెడ్డికి లేఖ రాయడం పట్ల మాల మహానాడు హర్షం వ్యక్తం చేసింది. రోస్టర్ పాయింట్లు, ఎస్సీ వర్గీకరణతో విద్య, ఉద్యోగాల్లో మాలలకు జరుగుతున్న నష్టాన్ని లేఖలో వివరించారు. మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు గోపోజు రమేష్ బాబు విజ్ఞప్తికి స్పందించిన బీజేపీకి ధన్యవాదాలు తెలిపారు. మాల మహానాడు రాజన్న సిరిసిల్ల జిల్లా అధికార ప్రతినిధి మల్యాల రాజ్‌వీర్ కృతజ్ఞతలు వెల్లడించారు. ఇతర రాజకీయ పార్టీలు కూడా మాలల న్యాయ పోరాటానికి మద్దతు ఇవ్వాలని కోరారు.



నేటి యువతరానికి ఉద్యమ స్ఫూర్తిని చాటాలి

- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

మంథని, నవంబర్ 19, (జనంసాక్షి) :
నేటి తరానికి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమ స్ఫూర్తిని తెలియజేయాల్సిన అవసరం ఉందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఆనాడు నవంబర్ 29న బీఆర్ఎస్ రాష్ట్ర అధినేత కేసీఆర్ ఎలాంటి ఉద్యమం చేశాడో నేటి యువతకు తెలియదన్నారు. తెలంగాణ ఉద్యమం, రాష్ట్ర ఏర్పాటు, ఆనాడు కేసీఆర్ చేసిన పోరాటం నేటి యువతరానికి తెలియజేయాలనే ఉద్దేశ్యంతో ఈ నెల 29న అలుగునూర్‌లో బారీ సభ ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ సభకు మాజీ మంత్రి, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరుకానున్నట్లు తెలిపారు. దీక్షా దివస్ పేరుతో నిర్వహించే ఈ సభకు నియోజకవర్గంలోని బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, అభిమానులు, కార్యకర్తలు , ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.



విద్యార్థులకు ఉచిత స్పోర్ట్స్ యూనిఫాంల పంపిణీ

- జయన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం

హుజూరాబాద్, నవంబర్ 19 (జనంసాక్షి):
హుజూరాబాద్ MPUPSపాఠశాలలో జయన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థినీ, విద్యార్థులకు ఉచితంగా స్పోర్ట్స్ యూనిఫాంల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి రొంటాల సుహాసిని మనోజ్ రావు హాజరయ్యారు. జయన్న ఫౌండేషన్‌కు చెందిన సరిత జయపాల్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచితంగా స్పోర్ట్స్ యూనిఫాంలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల కోరిక మేరకు మున్సిపల్ చైర్‌పర్సన్ రొంటాల సుహాసిని స్పందించి, పాఠశాలలో విద్యార్థులకు అందించే రాగిజావ తాగేందుకు వీలుగా 180 మంది విద్యార్థులకు స్టీల్ గ్లాసులను పంపిణీ చేశారు. విద్యార్థుల విద్యాభివృద్ధితో పాటు క్రీడలకు ప్రోత్సాహం అందించడం, వారి ఆరోగ్య పరిరక్షణకు తోడ్పడటం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రాధిక, కౌన్సిలర్లు భారతి, రాజ్ కుమార్, మహమ్మద్ ఖలీద్, రిటైర్డ్ హెచ్ఎం రత్నం, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



ఇందిర అంటే ఇండియా.. ఇండియా అంటే ఇందిర

ఉక్కు మహిళకు ఘన నివాళి.. రుద్రంగిలో ఘనంగా జయంతి వేడుకలు

రుద్రంగి, నవంబర్ 19 (జనంసాక్షి)

రుద్రంగి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దివంగత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ గండి నారాయణ, మండల అధ్యక్షుడు ఎర్రం గంగనర్సయ్య,మార్కెట్ చైర్మన్ చేలుకల తిరుపతి ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు.అనంతరం నాయకులు మాట్లాడుతూ ఉక్కు మహిళ స్వర్గీయ శ్రీమతి ఇందిరా గాంధీ జయంతి వేడుకలు జరపడం జరిగిందని అన్నారు. ఇందిరాగాంధీ ప్రధానిగా ఉన్నప్పుడు పేద ప్రజల అభ్యున్నతికి ఎంతగానో కృషి చేశారని కొనియాడారు. ఇందిరా అంటే ఇండియా.. ఇండియా అంటే ఇందిరా అనే పేరు తెచ్చుకున్నటువంటి గొప్ప మహనీయురాలు అని కొనియాడారు. ఇందిరాగాంధీ పేద ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకుందని కొనియాడారు.గరీబి హటావో అనే నినాదం తీసుకొచ్చి గుడిసెలు ఉండొద్దని ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్ళను కట్టించినటువంటి వ్యక్తురాలు ఇందిరాగాంధీ అని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరాగాంధీ అడుగుజాడల్లో



నడుస్తూ ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ చీరలు, ఇప్పుడు తాజాగా ఇందిరమ్మ కుటుంబ జీవిత భీమా పథకాన్ని ఈరోజు ప్రారంభిస్తున్నారని అన్నారు. ప్రజలు ఎల్లప్పుడూ కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి గట్ల మానయ్య, ఉప సర్పంచ్ మాడిశెట్టి అభిలాష్, ఎస్సి సెల్ అధ్యక్షుడు దయ్యాల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు అక్కినపెల్లి శ్రీనివాస్, వార్డు మెంబర్లు శీలం మానయ్య, పుట్టపు మహిపాల్, పుదారి మహిపాల్, అంబటి శ్రీనివాస్, నాయకులు పోగుల మహేష్, పోగుల నర్సయ్య, పాల నర్సయ్య, నేదూరి సునీల్, రవి తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మిక సమైక్య సంఘం జిల్లా కార్యవర్గంలో నూతన నియామకాలు

రామగిరి, నవంబర్ 19 (జనంసాక్షి) :

పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం బేగంపేట ఎక్స్ రోడ్‌లోని తాపీ మేస్త్రీల సంఘం కార్యాలయం వద్ద మండల అధ్యక్షుడు తొగరి చంద్రయ్య, గ్రామ అధ్యక్షుడు టక్కు రాజయ్య ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి భవన నిర్మాణ కార్మిక సమైక్య సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు చిలువేరు స్వామి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు, వారికి అందాల్సిన ప్రభుత్వ సంక్షేమ పథకాలు, కార్మికుల హక్కుల పరిరక్షణ, సంఘం బలోపేతం తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. అనంతరం భవన నిర్మాణ కార్మిక సమైక్య సంఘం పెద్దపల్లి జిల్లా కార్యవర్గంలో నూతన నియామకాలను జిల్లా అధ్యక్షుడు చిలువేరు స్వామి ప్రకటించారు. ఇందులో భాగంగా ఉదరి కుమార్‌ను జిల్లా కార్యదర్శిగా, మామిడి సంతోష్‌ను జిల్లా సహాయ కార్యదర్శిగా నియమించినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన ఉదరి



కుమార్, మామిడి సంతోష్‌లను జిల్లా అధ్యక్షుడు చిలువేరు స్వామి శాలువాలతో సత్కరించి అభినందించారు. నూతన బాధ్యతలు చేపట్టిన వారు సంఘం అభివృద్ధికి, భవన నిర్మాణ కార్మికుల హక్కుల పరిరక్షణకు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన కార్మికులకు అందేలా నిరంతరం కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాటేటి మధునయ్య, బైరి శంకర్, ఎస్.కె. షరీఫ్, ఉదరి సంతోష్, మామిడి కుమార్, అటకపురం కుమార్, తదితరులు పాల్గొన్నారు.

కొండగట్టు అంజన్నకు 12 ప్రముఖ పుణ్యక్షేత్రాల నుంచి పట్టువస్త్రాలు

మల్యాల నవంబర్ 19 (జనంసాక్షి)



తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం జగిత్యాల జిల్లా మల్యాల మండలం ముత్యంపేట గ్రామంలోని కొండగట్టు లోని శ్రీ ఆంజనేయస్వామి దేవ స్థానములో సుమారు 60 సంవత్సరాల అనంతరం నవంబర్ 15 నుండి 20 వరకు నిర్వహిస్తున్న చందనోత్సవం (తొలగించడం) మహాసంప్రోక్షణ నవంబర్ 21 నుండి డిసెంబర్ 29వ తేదీ(40 రోజులు) శ్రీ స్వామివారి నిజరూప దర్శన మహోత్సవానికి కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహిస్తున్నామని శ్రీ ఆంజనేయస్వామి వారికి తెలంగాణ రాష్ట్రంలోని ప్రముఖ దేవస్థానాల నుంచి పట్టు వస్త్రాల సమర్పణ కార్యక్రమాన్ని పురస్కరించుకొని దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్,హైదరాబాద్ అధికారికంగా ఉత్తర్వులు జారీ చేశారని నవంబర్ 20వ తేదీ శుక్రవారం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం భద్రాచలం, నవంబర్ 24 మంగళవారము శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం యాదగిరిగుట్ట,నవంబర్ 28వ తేదీ శనివారము శ్రీ రాజరాజేశ్వరస్వామి దేవ స్థానం వేములవాడ, డిసెంబరు 1 వ తేదీ మంగళ వారము శ్రీ గణేష్ దేవాలయం సికింద్రాబాద్,డిసెంబర్ 5వ తేదీ శనివారము శ్రీ జ్ఞాన సరస్వతీ దేవస్థానం బాసర డిసెంబర్ 8వ తేదీ మంగళవారము శ్రీ మల్లికార్జునస్వామి దేవస్థానం కొమురవెల్లి, డిసెంబర్ 12వ తేదీ శనివారము శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం ధర్మపురి, డిసెంబర్ 15వ తేదీ మంగళవారం



శ్రీ భద్రకాళి దేవస్థానం వరంగల్ డిసెంబర్ 19వ తేదీ శనివారము శ్రీ ఎల్లమ్మ దేవస్థానం బల్కంపేట, డిసెంబర్ 22వ తేదీ మంగళవారం శ్రీ రామలింగేశ్వరస్వామి దేవస్థానం కీసరగుట్ట, డిసెంబర్ 26వ తేదీ శనివారము శ్రీ హనుమాన్ దేవస్థానం, కర్మన్ ఘాట్,డిసెంబర్ 29వ తేదీ శ్రీ మహంకాళి దేవస్థానం సికింద్రాబాద్ 12 ప్రముఖ పుణ్యక్షేత్రాల నుంచి పట్టువస్త్రాల సమర్పణ ప్రతి మంగళ,శని వారాలలో పట్టువస్త్రాల సమర్పణ ఉంటుందని ఈవో అంజన రెడ్డి తెలిపారు.

చలో కరీంనగర్ దీక్ష దివాస్ ను విజయవంతం చేయాలి

నాస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు..

తంగళ్ళపల్లి, నవంబర్ 19,జనంసాక్షి.

తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని మార్కండేయ ఫంక్షన్ హాల్ లో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గజాభింకార్ రాజన్న ఆధ్వర్యంలో దీక్ష దివస్ చలో కరీంనగర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల స్థాయి సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నాస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు, సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 29న కరీంనగర్ లో నిర్వహించనున్న దీక్ష దివాస్ కార్యక్రమానికి తంగళ్ళపల్లి మండల వ్యాప్తంగా ఉన్న బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చి చలో కరీంనగర్ దీక్ష దివాస్ సభను విజయవంతం చేయాలని కోరారు. తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ రాష్ట్ర సాధన కోసం చేపట్టిన దీక్షను భగ్నం చేసే విధంగా అప్పటి ప్రభుత్వం ఎన్నో కుట్రలు చేశారు. 2009 నవంబర్ 29 రోజున రాష్ట్ర సాధన కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఆమరణ నిరాహార దీక్ష చేపడతామని కరీంనగర్ వేదికగా పిలుపునిచ్చారని తెలిపారు. కరీంనగర్ నుండి హైదరాబాద్ తిరుగు ప్రయాణంలో అలుగునూరు చౌరస్తా వద్ద పోలీసులు అరెస్టు చేశారన్నారు. తెలంగాణ రాష్ట్రం కోసం శ్రీకాంత్ చారి తో పాటు మరెందరో బలిదానాలు చేసుకున్నారన్నారు.





మేధావులను, ఉద్యోగులను, విద్యార్థులను ఏకం చేసి ఏకతాటిపైకి తెలంగాణ రాష్ట్రం సిద్ధించే వరకు ఎన్నో పోరాటాలు చేశారని గుర్తు చేశారు. రాష్ట్రం ఏర్పడిన అనంతరం నవంబర్ 29 ని దీక్ష దివాస్ గా ప్రకటించి వివిధ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు. దానిలో భాగంగా ఈనెల 29న చేపట్టే దీక్ష దివాస్ కు మండలం నుండి పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కోడి అంతయ్య, ఉప సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షుడు ఆసాని శ్రీకాంత్ రెడ్డి,ఫ్యాక్స్ చైర్మన్ కోడూరి భాస్కర్ గౌడ్, మాజీ ఎంపీపీలు పడిగల మానస రాజు,పూస పెల్లి సరస్వతి, గ్రామ శాఖ అధ్యక్షుడు బండి జగన్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు

రిషిక హాస్పిటల్ లో అడ్వాన్స్ లాప్రోస్కోపీ & లేజర్ సర్జరీ వైద్య సేవలు ప్రారంభం

హాస్పిటల్ నిర్వాహకులు డాక్టర్ బి. రమేష్

జమ్మికుంట, నవంబర్ 19 (జనంసాక్షి): జమ్మికుంట పట్టణ పరిధిలోని డాక్టర్ బి.రమేష్ రిషిక మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో కూరపాటి హాస్పిటల్ హనుమకొండ డాక్టర్ కూరపాటి రమేష్ లాప్రోస్కోప్ & లేజర్ సర్జరీ ప్రతి మంగళవారం జమ్మికుంటలో అందుబాటులో



ఉండేలా వైద్య సేవలు ప్రారంభిం చిన మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్).ఈ కార్యక్రమంలో స్థానిక వార్డ కౌన్సిలర్ మాచర్ల రాజు,హాస్పిటల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

వచ్చేది కేసీఆర్ సర్కారే

ముస్తాబాద్ నవంబర్ 19(జనంసాక్షి)

ముస్తాబాద్ మండల కేంద్రంలోని బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు బొంపల్లి సురేందర్ రావు ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా బిఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగన్న మాట్లాడుతూ29 నవంబర్ కరీంనగర్ దీక్షదివాస్ రోజు జరగనున్న సభ ను విజయవంతం చేయాలనికార్యకర్తలకుపిలుపునిచ్చారు వచ్చేది కేసీఆర్ సర్కారే ఇప్పుడున్నది చేతగాని ప్రభుత్వం కాలయాపనతో ప్రజలను మార్పు మార్పు అని మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసింది రేవంత్ రెడ్డి రైతులకు 500 బోనస్ మర్చిపోయిండు తులం బంగారం జాడలేదు ఇంటికొక ఉద్యోగం అన్నాడు నిరుద్యోగులను నిలువెళ్ల ముంచిండు ఇందిరమ్మ భీమా అంటూ గ్రామాలలో అధికారులతో హడావుడి చేస్తూ పబ్బంగడుపుకుంటుండు, ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమే ప్రజలు సరైన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు, ప్రతి గ్రామంలో కార్యకర్తలు సైనికులాగా పనిచేసి ఈనెల 29 కరీంనగర్ సభను విజయవంతం చేయాలని



కార్యకర్తలకు పిలుపునిచ్చారు, కార్యక్రమంలో ,నాఫ్స్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు , మండల పార్టీ అధ్యక్షులు సురేందర్ రావు, సెస్ డైరెక్టర్ అంజిరెడ్డి, సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులు నరేష్,మాజీ ఎంపీపీ శరత్ రావు,మాజీ మాజీ రైతు బందు అధ్యక్షులు గోపాల్ రావు, మాజీ సెస్ డైరెక్టర్ విజయరామారావు,మండల పార్టీ మహిళా అధ్యక్షురాలు రేణుక పట్టణ పార్టీ అధ్యక్షులు నరసింహారెడ్డి, కొమ్ము బాలయ్య, చిటీ వెంకట నర్సింగరావు, సర్వర్ పాషా,పార్టీ నాయకులు సర్పంచులు మాజీ ప్రజాప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 19 జనంసాక్షి:

భారత ఏకైక మహిళ ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా కాంగ్రెస్ భవన్ నందు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నగేష్ రెడ్డి,నగర అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ..ఇందిరా గాంధీ కేవలం ఒక ప్రధానమంత్రి మాత్రమే కాదు అని, ఆమె ధైర్యానికి, నాయకత్వానికి, ఆత్మవిశ్వాసానికి ప్రతీక అని అన్నారు. ఆమె ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో దేశ అభివృద్ధి కోసం ఎన్నో చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నారు అని, 1969లో బ్యాంకుల జాతీయీకరణ చేసి సామాన్య ప్రజలకు బ్యాంకింగ్ సేవలను చేరువ చేశారని,పేదరిక నిర్మూలన కోసం గరీబీ హటావో నినాదాన్ని ఇచ్చారనీ,హరిత విప్లవానికి ప్రోత్సాహం అందించి వ్యవసాయ రంగ అభివృద్ధికి కృషి చేశారనీ,1971 యుద్ధంలో దేశానికి నాయకత్వం వహించి బంగ్లాదేశ్ ఆవిర్భావంలో కీలక పాత్ర పోషించారనీ,దేశ ఐక్యత, సమగ్రత, సార్వభౌమత్వం కోసం నిరంతరం కృషి చేశారు అని అన్నారు. ఇందిరా గాంధీ గారు ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్నప్పటికీ ధైర్యంగా ముందుకు సాగారు అని ఆమె జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకం అన్నారు.ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలుగా మనం ఆమె ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి. పేదల కోసం, రైతుల కోసం, కార్మికుల కోసం, మహిళల హక్కుల కోసం పోరాడాలనీ తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కళ్యుగీత సహకార కార్పొరేషన్ చైర్మన్ శేఖర్ గౌడ్, మేయర్ ఉమారాణి,జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతరెడ్డి రాజారెడ్డి,డిసిసి ఉపాధ్యక్షులు కొడపు శరత్ కుమార్,రత్నాకర్ గౌడ్,జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు విపుల్ గౌడ్,జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రజిత యాదవ్,జిల్లా నాబి సెల్ అధ్యక్షులు యాదగిరి,జిల్లా బఇ సెల్ అధ్యక్షులు లింగం,జిల్లా ఫిషరీస్ ఛైర్మన్ శ్రీనివాస్,నగర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేవతి,సేవాదళ్ అధ్యక్షులు బెన్సన్ రాజు,మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ రాజేంద్ర ప్రసాద్, కార్పొరేటర్లు ఎర్రం గంగాధర్,అన్వర్,పంచారెడ్డి చరణ్,మహిళా కాంగ్రెస్ నాయకులు చంద్రకళ, మల్లెకా బేగం,అపర్ణ,బంటు బలరాం,అబ్దుల్ వహీద్,నరేందర్ గౌడ్,నర్సయ్య, మూల్గురీ గణేష్,నరేందర్ సింగ్,విజయలక్ష్మి,విజయరాణి మరియు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ కుటుంబ బీమా పథకం కోసం

ప్రత్యేక కౌంటర్ లు ఏర్పాటు

మున్సిపల్ కమిషనర్ డి గజానంద్



భీంగల్ నవంబర్ 19 జనంసాక్షి:

తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు, కలెక్టర్ ఆదేశాల మేరకు ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకము ను 20 నుండి 16 డిసెంబర్ నెల రోజులు నాలుగు విడతల్లో అర్హులైన వారందరికీ పథకమును వర్తింప జేయుటకు భీంగల్ పురపాలక సంఘ కార్యాలయం నందు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయడమైనది కావున పట్టణ ప్రజలు అందరూ కూడా ఈ యొక్క ఇందిరమ్మ కుటుంబ జీవిత పథకమును సద్వినియోగం చేసుకోగలరని తెలిపారు.

పత్తి సాగులో శాస్త్రీయ పద్ధతులు పాటించాలి:రైతులకు శాస్త్రవేత్తల సూచన



భిక్కనూరు నవంబర్ 19 (జనంసాక్షి):

రైతులు పత్తిసాగులో అధిక దిగుబడులు సాధించడంతో పాటు పెట్టుబడి ఖర్చులు తగ్గించి, పంటనాణ్యతను పెంపొందించాలనే లక్ష్యంతో గురువారం భిక్కనూరు గ్రామంలో పత్తిపంటలో పొలంబడి కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈకార్యక్రమంలో కేంద్రీయ సస్యరక్షణ సంస్థకు చెందిన శాస్త్రవేత్తలు ఉదయ శంకర్, హేనప్పగౌడ్ పాల్గొని రైతులకు పత్తి సాగులో పాటించాల్సిన ఆధునిక వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా సమగ్ర పోషక యాజమాన్యం, సమగ్ర సస్యరక్షణ పద్ధతులు, పంట ఎదుగుదలకు అవసరమైన పోషకాలను సరైన మోతాదులో అందించడం,వీడపీడల నివారణకు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు.అవసరానికి మించి రసాయన ఎరువులు వినియోగించడం వల్ల నేలసారవంతం తగ్గడంతో పాటు సాగు ఖర్చులు పెరిగి పర్యావరణానికి కూడా నష్టం కలిగేప్రమాదం ఉందని శాస్త్రవేత్తలు సూచించారు.

పురుగుమందులను పిచికారీ చేసే సమయంలో రైతులు తగిన జాగ్రత్తలు పాటించాలని, రక్షణ దుస్తులు ధరించాలని, సూచించిన మోతాదులోనే మందులను వినియోగించాలని తెలిపారు. విచక్షణారహితంగా పురుగుమందులు వాడకుండా శాస్త్రీయ సస్యరక్షణ పద్ధతులను అనుసరించాలని సూచించారు.ఈసందర్భంగా అధికారులు మాట్లాడుతూ రైతులు వ్యవసాయ శాఖ అధికారుల సలహాలు పాటిస్తూ ఆధునిక సాగు పద్ధతులను అవలంబించాలని, తద్వారా అధిక దిగుబడులు సాధించి వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవాలని కోరారు.ఈకార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రెడ్డి, జిల్లా ఆత్మ ప్రాజెక్ట్ డైరెక్టర్ మహిత, ఏడీఏ అపర్ణ, మండల వ్యవసాయ అధికారి నాగరాజ్ రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారులు రాజేష్,దీక్షిత్ రెడ్డి,లత, ప్రియాంకతో పాటు గ్రామ రైతులు పాల్గొన్నారు.

మినీ ట్యాంక్ బండ్ నిర్వహణను

కార్పొరేషన్ అప్పగించండి

ఇరిగేషన్ అధికారులతో ఎమ్మెల్యే ధనపాల్ సమావేశం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 19 జనం సాక్షి:

ఇందూరు: ఇందూరులోని రఘునాథ చెరువు మినీ ట్యాంక్ బండ్ నిర్వహణను కార్పొరేషన్ అధికారులకు అప్పగించాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ సూచించారు. గురువారం నగరంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నీటిపారుదల శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... మినీ ట్యాంకు పండు పై మరమ్మత్తులు చేయించి, వాటి నిర్వహణను కార్పొరేషన్ అధికారులకు అప్పగించాలని తెలిపారు. నగరవాసులకు ఆహ్లాదకరమైన వాతావరణంలో నిర్మించిన మినీ ట్యాంక్ బండ్ పై సకల సౌకర్యాలు కల్పించాలన్నారు. వీలైనంత తొందరగా అప్పగించాలని ఆదేశించారు.

కమిషనర్ తో భేటీ

మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ దిలీప్ కుమార్ తో ఎమ్మెల్యే భేటీ అయ్యారు. ప్రధానంగా బోధన్ రోడ్ లో గల ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పరిస్థితి, పాత ఎమ్మార్వో కార్యాలయం వద్ద వెజ్ నాన్ వెజ్ మార్కెట్, అమ్మ వెంచర్ సమీపంలో బ్రిడ్జి ప్రతిపాదనలు తదితర అంశాలపై చర్చించారు. నగరంలోని రోడ్లపై ప్యాచ్ వర్క్, రూ. 5 కోట్ల స్పెషల్ ఫండ్ స్టేటస్ ను అడిగి తెలుసుకున్నారు.

ఏమి చేసినామని పెన్షన్ల పండుగ చేసుకుంటారు?

పెన్షన్ పెంచిన తర్వాతనే పెన్షన్ల పండుగ చేసుకోవాలి

దొనకంటి నర్సయ్య బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు భీంగల్



భీంగల్ నవంబర్ 19 జనంసాక్షి:

6 గ్యారంటీలు,420 హామీలతో కాంగ్రెస్ మేనిఫెస్టో విడుదల చేసి నేటితో మూడేళ్లు పూర్తయ్యాయి. ఇందిరామ్మ రాజ్యం ఇంటింటా సౌభాగ్యం ట్యాగ్ లైన్ తో ఆరు గ్యారెంటీలు 420 హామీలతో కూడిన మేనిఫెస్టోను అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే పూర్తి చేస్తామని చెప్పి మూడేళ్లు గడుస్తున్నా నేటికి చూపించింది. సిగ్గు లేకుండా దేనికి ఢిల్లీ నాయకులు వచ్చి డిక్లేరేషన్ రిలీజ్ చేశారు. 100 రోజుల్లో అమలు చేస్తామని చెప్పి మహిళలను, రైతులను,నిరుద్యోగులను, విద్యార్థులను 6 గ్యారంటీలు,420 హామీల గారేడు చేసి నిండా ముంచింది రేవంత్ రెడ్డి ప్రభుత్వం. ప్రతి మహిళకు 2500 పెన్షన్, పేదింటి ఆడపిల్ల పెండ్లి తల్లిదండ్రులకు ఆర్థిక భారంగా మారకుండా చూస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది కళ్యాణలక్ష్మిలో లక్ష రూపాయల తో పాటు తులం బంగారం ఇస్తామని చెప్పి అమలు చేయలేదు.కాలేజీ విద్యార్థినులకు ఎలక్ట్రిక్ స్కూటీలు అమలు కాలేదు.విద్యార్థులకు 5 లక్షల విద్య భరోసా కార్డు అమలు కాలేదు.అధికారంలోకి వచ్చిన ఏడాదిలో రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇచ్చినారు. నిరుద్యోగులకు నెలకు 4000 వేల నిరుద్యోగ భృతి ఇస్తామని హామీ ఇచ్చినారు అవిఏమైనాయని ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం. రైతు భరోసా 15000 వేలు అని చెప్పినారు 12000 వేలు ఇచ్చినారు నాలుగుసార్లు ఎగ్గొట్టిండు.కౌలు రైతుకు రైతు భరోసా,వ్యవసాయ కూలీలకు 12,000 వేలు అమలు కాలేదు.రైతుల పంటలకు బీమా అమలు కాలేదు. పంట ఉత్పత్తులకు బోనస్ అమలు కాలేదు. వృద్ధులకు వితంతువులకు ఒంటరి మహిళలకు బీడీ కార్మికులకు దివ్యాంగులకు చేయూత పథకం కింద పింఛన్లను భారీగా పెంచుతామని హామీ ఇచ్చి నిండా ముంచినారు. 2016 పింఛను 4వేలకు దివ్యాంగులకు 4016 పింఛను 6000 లకు పెంచుతామని హామీ ఇచ్చింది కానీ ఇవేవీ అమలుకు నోచుకోవడం లేదు.పెంపు సంగతి పక్కన పెడితే కొత్త లబ్ధిదారులను నమోదు చేసేందుకు సైతం ప్రభుత్వం అనుమతి ఇవ్వడం లేదు.ఇంకా సిగ్గు లేకుండా మూడేళ్లు పూర్తయిన కెసిఆర్ 2000 వేల ఇస్తుండు మేము వస్తే వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, బీడీ కార్మికులకు 4000 ఇస్తామని నమ్మబలికారు. పెంచిన తర్వాత పెన్షన్ల పండుగ చేసుకోండి.దివ్యాంగులకు కేసీఆర్ 4000 వేలు ఇస్తుండు మేము వస్తే 6000 వేలు ఇస్తామని చెప్పిండ్రు పెంచిన తర్వాత పెన్షన్ల పండుగ చేసుకోండి.లేదంటే గ్రామాల్లో మిమ్మల్ని ప్రజలే నిలదీసి బుద్ధి చెబుతారని ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నాంఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటిసి చౌటుపల్లి రవి,మాజీ కాష్షన్ మోయిజ్,కౌన్సిలర్లు భగత్,నీలం రవి, బోదిరే నర్సయ్య, మాణిక్యాల శ్రీనివాస్, డిష్ గంగాధర్,పర్స నవీన్, ఎంఏ సుర్జిల్,మూత అశోక్, రాగి రాజు, పతాని లింబాద్రి, ఎంఏ అజీజ్, మూత లింబాద్రి, బొట్ల రామకృష్ణ, శ్రీరామ్ భూమేశ్వర్, మోర్తాడ్ బద్రి, జీసస్, అవేజ్ తదితరులు పాల్గొన్నారు.

అసిస్టెంట్ డివిజినల్ ఇంజనీర్ ఆపరేషన్

నూతనంగా బాధ్యతలు స్వీకరించిన అశోక్



డిచ్పల్లి నవంబర్ 19 జనంసాక్షి:

గురువారం డిచ్పల్లి మండలం లోని సబ్ డివిజన్ కార్యాలయంలో ఎం. అశోక్ నందిపేట సబ్ డివిజన్ నుండి బదిలీపై డిచ్పల్లి సబ్ డివిజన్ కార్యాలయంలో అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ ఆపరేషన్గా బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా డిచ్పల్లి సబ్ డివిజన్ సిబ్బంది, యూనియన్లు మరియు సంఘాలు అభినందనలు తెలిపారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా పనిచేయాలని రైతుల పట్ల సానుకూల దృక్పథంతో మెలగాలని ఆయన ఇబ్బందికి సూచించారు.

మైనర్ బాలికపై అత్యాచారం - నిందితుడికి జీవిత ఖైదు

◆బాధితురాలికి రూ.5 లక్షల పరిహారం చెల్లించాలని కోర్టు ఆదేశం

◆పటిష్ట సాక్ష్యాధారాలతో శిక్ష పడేలా చేసిన పోలీసులకు సీపీ అభినందనలు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 19 (జనంసాక్షి): మైనర్ బాలికపై పలుమార్లు అత్యాచారానికి పాల్పడి, విషయం బయటపెడితే చంపేస్తానని బెదిరించిన నిందితుడికి నిజామాబాద్ పోక్సో ప్రత్యేక న్యాయస్థానం యావజ్జీవ కారాగార శిక్ష విధించింది. బాధిత బాలికకు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ద్వారా రూ. 5 లక్షల పరిహారం అందించాలని ఆదేశించింది. పటిష్టమైన సాక్ష్యాధారాలు, సమర్థవంతమైన దర్యాప్తు ఆధారంగా నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన పోలీసు అధికారులను, సిబ్బందిని పోలీస్ కమిషనర్ సాయి చైతన్య అభినందించారు.బాలికపై పలుమార్లు అఘాయిత్యంబాధిత బాలిక 12 ఏళ్ల వయసులో ఐదో తరగతి చదువుతున్న సమయంలో నిందితుడు ఈ దారుణానికి పాల్పడ్డాడు. బాలిక కిరాణా దుకాణానికి వెళ్తున్న సమయంలో ఆమెను బలవంతంగా నిర్మాణంలో ఉన్న ఇంటిలోకి తీసుకెళ్లి అత్యాచారం చేశాడు. ఈ విషయం ఎవరికైనా చెబితే చంపేస్తానని బెదిరించాడు. అనంతరం మూడు, నాలుగు రోజుల వ్యవధిలో మరోసారి, ఆ తర్వాత నాలుగు, ఐదు రోజుల వ్యవధిలో మరోసారి అత్యాచారానికి పాల్పడ్డాడు. నిందితుడి బెదిరింపులకు భయపడిన బాలిక ఈ విషయాన్ని తల్లిదండ్రులకు చెప్పలేకపోయింది.వైద్య పరీక్షలతో వెలుగులోకి ఘటన2021 అక్టోబర్ 3న బాలికకు కడుపునొప్పి రావడంతో తల్లి వైద్యుడి వద్దకు తీసుకెళ్లింది. వైద్య పరీక్షల్లో బాలిక ఆరు నెలల గర్భిణిగా ఉన్నట్లు వెల్లడైంది. దీంతో తల్లి ఆరా తీయగా నిందితుడి అఘాయిత్యం వెలుగులోకి వచ్చింది. బాధితురాలి తల్లి అక్టోబర్ 15న నిజామాబాద్ టౌన్-1 పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో క్రైమ్ నంబర్ 329/2021 కింద ఐపీసీ 376AB, 506, పోక్సో చట్టంలోని సంబంధిత సెక్షన్ల ప్రకారం కేసు నమోదు చేశారు. నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.పలు సెక్షన్ల కింద శిక్షలుదర్యాప్తులో భాగంగా పోలీసులు బాధితురాలి వైద్య నివేదికలు, సాక్షుల వాంగ్మూలాలు, ఇతర కీలక ఆధారాలను సేకరించి కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేశారు. కేసును విచారించిన నిజామాబాద్ పోక్సో ప్రత్యేక న్యాయస్థానం న్యాయమూర్తి దుర్గాప్రసాద్, PSC No.65/2022లో నిందితుడిని దోషిగా నిర్ధారిస్తూ శిక్షలు విధించారు.ఐపీసీ 376ఃా, 376(2)(n)) సెక్షన్ల కింద ఒక్కొక్క దానికి యావజ్జీవ కారాగార శిక్ష, రూ. 10 వేల చొప్పున జరిమానా విధించారు. ఐపీసీ 506 సెక్షన్ కింద రెండేళ్ల కఠిన కారాగార శిక్ష, రూ. 10 వేల జరిమానా విధించారు. పోక్సో చట్టంలోని 5(L), 5(J)(ii), 5(M) రెడ్ విత్ సెక్షన్ 6 కింద ఒక్కొక్క సెక్షన్‌కు 12 ఏళ్ల కఠిన కారాగార శిక్ష, రూ. 10 వేల చొప్పున జరిమానా విధించారు. ఈ శిక్షలన్నింటినీ ఏకకాలంలో అనుభవించాలని న్యాయస్థానం ఆదేశించింది. బాధిత బాలికకు రూ. 5 లక్షల పరిహారం అందించాలని స్పష్టం చేసింది.పోలీసు సిబ్బందికి సీపీ ప్రశంసలుకేసు దర్యాప్తు నుంచి కోర్టు విచారణ వరకు సంబంధిత పోలీసు అధికారులు ప్రత్యేక శ్రద్ధ కనబరిచారు. కీలక ఆధారాల సేకరణ, సాక్షుల సమన్వయం, వారిని సకాలంలో కోర్టుకు హాజరుపరచడంలో సమర్థవంతంగా వ్యవహరించారు. దీంతో నిందితుడికి శిక్ష పడింది. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ సాయి చైతన్య సంబంధిత అధికారులను, సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. మైనర్ బాలికలు, మహిళలపై నేరాలకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని, బాధితులకు న్యాయం జరిగేలా పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తుందని ఆయన స్పష్టం చేశారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన వృద్ధుడు మృతి

నడిమి తండా వద్ద జాతీయ రహదారిపై మహీంద్రా వాహనం ఢీకొని తీవ్ర గాయాలు.. రెండు రోజుల తర్వాత మృత్యువాత

జనం సాక్షి నిజాంసాగర్;

మహమ్మద్ నగర్ మండలంనడిమి తండాకు చెందిన కాట్రోత్ మెగ్యా (70) రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ గురువారం తెల్లవారుజామున మృతి చెందాడు. పోలీసుల వివరాల ప్రకారం.. ఈ నెల 17వ తేదీ రాత్రి సుమారు 7 గంటల సమయంలో మెగ్యా తన సోదరుని కుమారుడు కాట్రోత్ నరేష్ ఇంట్లో దసరా పండుగ వేడుకలకు హాజరయ్యేందుకు నడిమి తండా వద్ద జాతీయ రహదారి 765డీని నడుచుకుంటూ దాటుతున్నాడు. అదే సమయంలో బాన్సువాడ వైపు నుంచి ఎల్లారెడ్డి వైపు వెళ్తున్న మహీంద్రా గూడ్స్ క్యారియర్ వాహనం (నంబర్ TG15T8461) డ్రైవర్ చిదిరే శివ సాయి అతివేగంగా, నిర్లక్ష్యంగా వాహనాన్ని నడుపుతూ మెగ్యాను ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో మెగ్యా తలకు తీవ్ర రక్తగాయాలయ్యాయి. వెంటనే కుటుంబ సభ్యులు అతడిని బాన్సువాడ ఏరియా ఆసుపత్రికి తరలించారు. వైద్యుల సూచన మేరకు మెరుగైన చికిత్స కోసం నిజామాబాద్‌లోని మనోరమ ఆసుపత్రికి తరలించారు. అయితే ఈ నెల 19వ తేదీ తెల్లవారుజామున 4 గంటల సమయంలో మెగ్యా తన ఇంటి వద్ద మృతి చెందినట్లు ఫిర్యాదు అందింది. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మొహమ్మద్‌నగర్ ఎస్సై శివకుమార్ తెలిపారు.

నెలవారి పాసులపై ప్రత్యేక రాయితీలు

డిప్యూటీ రీజినల్ మేనేజర్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 19 జనంసాక్షి:

ప్రయాణికుల సౌకర్యార్థం తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఒఊఖీఅ) నెలవారీ ఎం.ఎస్.టి. (ఓనీనిబిష్ట్రశ్రీఎ నావజీబనీని ఎతిఇఎనవబి) పాస్లపై పలు ప్రత్యేక రాయితీలు, అదనపు ప్రయాణ సౌకర్యాలను కల్పిస్తున్నట్లు టీ.జీ.ఎస్. ఆర్టీసీ నిజామాబాద్ రీజియన్ డిప్యూటీ రీజినల్ మేనేజర్ పి. జ్యోతి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఉద్యోగులు, విద్యార్థులు, నిత్యం దూర ప్రాంతాలకు ప్రయాణించే ప్రయాణికులు ఈ పాస్లను వినియోగించుకొని తక్కువ ఖర్చుతో సౌకర్యవంతమైన ప్రయాణం చేయవచ్చని పేర్కొన్నారు.

ఎం.ఎస్.టి. పాస్లపై కల్పిస్తున్న ప్రత్యేక సౌకర్యాలు

100 కిలోమీటర్లకు పైబడిన రూట్లలో డీలక్స్ బస్సు సర్వీసులకు డీలక్స్ ఎం.ఎస్.టి. పాస్ పొందే సౌకర్యం కల్పించబడింది. ఎం.ఎస్.టి. పాస్ కలిగిన ప్రయాణికులు ఆదివారం రోజున సిటీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించవచ్చు. పల్లె వెలుగు ఎం.ఎస్.టి. పాస్ కలిగిన వారు అదనంగా రూ. 20 చెల్లించి ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ప్రయాణించవచ్చు. అలాగే ఎక్స్ట్రాస్ ఎం.ఎస్.టి. పాస్ కలిగిన వారు అదనంగా రూ. 20 చెల్లించి డీలక్స్ బస్సుల్లో ప్రయాణించవచ్చు, ఎం.ఎస్.టి. పాస్ తో వేరే రూట్లో ప్రయాణించే వారికి 10%శాతం రాయితీ కల్పించబడుతుంది. రెండు నెలల ఎం.ఎస్.టి. పాస్ పొందిన వారికి అదనంగా 5 రోజులు ప్రయాణించే అవకాశం ఉంటుంది. 3 నెలల ఎం.ఎస్.టి. పాస్ పొందిన వారికి అదనంగా 10 రోజులు ప్రయాణించే అవకాశం కల్పించబడుతుంది. ఎం.ఎస్.టి. టికెట్ లలో మహిళలకు ప్రత్యేక రాయితీ కల్పించబడింది. ప్రయాణికులకు ఆర్థిక భారం తగ్గించడంతో పాటు, ప్రజా రవాణా వ్యవస్థను మరింతగా వినియోగించుకునేలా ఈ సౌకర్యాలను అందిస్తున్నట్లు డిప్యూటీ రీజినల్ మేనేజర్ తెలిపారు.కావున నిజామాబాద్ రీజియన్ పరిధిలోని ప్రయాణికులు, ఉద్యోగులు, విద్యార్థులు ఈ ప్రత్యేక ఎం.ఎస్.టి. పాస్ సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని టీజీఎస్ఆర్టీసీ డిప్యూటీ రీజినల్ మేనేజర్ పి. జ్యోతి తెలిపారు.



నిజామాబాద్ 1 టౌన్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన బాసర జోన్-2 డీఐజీ

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 19 జనంసాక్షి:

నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని 1 టౌన్ పోలీస్ స్టేషన్‌ను బాసర జోన్-2 డీఐజీ కె. నారాయణ్ నాయక్ ఆకస్మికంగా సందర్శించి తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య డీఐజీ కి పూల మొక్కను అందజేసి స్వాగతం పలికారు.అనంతరం డీఐజీ పోలీస్ స్టేషన్‌లోని వివిధ విభాగాలను క్షుణ్ణంగా పరిశీలించారు. స్టేషన్ నిర్వహణ , రికార్డుల నిర్వహణ , కేసుల దర్యాప్తు పురోగతి , సిబ్బంది విధుల నిర్వహణ తదితర అంశాలను సమీక్షించారు. పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న సిబ్బందితో మాట్లాడి వారి విధులు , బాధ్యతలు , ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా డీఐజీ కె. నారాయణ్ నాయక్ మాట్లాడుతూ ప్రతి పోలీస్ సిబ్బంది ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ పోలీస్ శాఖ ప్రతిష్ట , గౌరవం మరింత పెరిగే విధంగా అంకితభావంతో విధులు నిర్వహించాలి.ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించుకొని కేసుల దర్యాప్తును వేగవంతం చేసి, నేరాలను త్వరితగతిన ఛేదించాలి.కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టి సారించి సమన్లు,వారెంట్ల అమలును ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి.కేసుల దర్యాప్తును నిర్ణీత సమయంలో పూర్తి చేసి , న్యాయస్థానాల్లో త్వరితగతిన చార్జిషీట్లు దాఖలు చేయాలి.ప్రతి పోలీస్ సిబ్బంది చట్టాలు , నూతన నేర న్యాయ చట్టాలు , పోలీస్ విధివిధానాలు, సాంకేతిక అంశాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి.ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ, వారి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలి.పోలీస్ శాఖపై ప్రజల్లో నమ్మకం మరింత పెరిగేలా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా , క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని డీఐజీ సిబ్బందికి సూచించారు.ఈ ఆకస్మిక తనిఖీ ద్వారా పోలీస్ స్టేషన్ పనితీరు , సిబ్బంది విధుల నిర్వహణ , కేసుల దర్యాప్తు పురోగతిపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా నిజామాబాద్ ఏసీపి శ్రీ ప్రకాష్,ట్రాఫిక్ ఏసిపి మస్తాన్ అలీ , స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ మల్లేష్,ఎస్సై బాల్ సింగ్ తదితరులు పాల్గొనడం జరిగింది.

కాంట్రాక్ట్ అధ్యాపకులకు ఉద్యోగ భద్రత, పే స్కేల్స్ అమలు చేయాలి

తెలంగాణ యూనివర్సిటీలో కాంట్రాక్ట్ అధ్యాపకుల ర్యాలీ

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 19 జనం సాక్షి:

రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గురువారం తెలంగాణ యూనివర్సిటీలో కాంట్రాక్ట్ అధ్యాపకులు పెద్ద ఎత్తున పాల్గొని అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్ వరకు ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా కాంట్రాక్ట్ అధ్యాపకులు తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్ర ప్రభుత్వం యూనివర్సిటీలలో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్లు విడుదల చేస్తున్న తరుణంలో, ముందుగా కాంట్రాక్ట్ అధ్యాపకులకు ఉద్యోగ భద్రత కల్పించి, పే స్కేల్స్ అమలు చేసిన తర్వాతనే కొత్త నోటిఫికేషన్ల ప్రక్రియను చేపట్టాలని డిమాండ్ చేశారు.ఎన్నో సంవత్సరాలుగా విశ్వవిద్యాలయాల్లో విద్యా బోధన, పరిశోధన రంగాల్లో విశేష సేవలందిస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకుల భవిష్యత్తును ప్రభుత్వం విస్మరించకూడదని, వారి సేవలకు తగిన గుర్తింపు, న్యాయం కల్పించాలని కోరారు.ప్రభుత్వం తమ డిమాండ్లను పరిష్కరించకుండా ఇదే విధానంతో ముందుకు సాగితే, రానున్న రోజుల్లో ప్రత్యేక కార్యాచరణ ప్రకటించి రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఉద్యోగ భద్రత, పే స్కేల్స్ అమలు సాధించే వరకు ఐక్యంగా పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ గంగా కిషన్, డాక్టర్ దత్తాహరి, డాక్టర్ కిరణ్ రాథోడ్, డాక్టర్ స్వామి, డాక్టర్ జోష్నా, ఆనంద్, కోపిరాజు మోహన్, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ జలందర్, డాక్టర్ నరసింహ, నాగేంద్రబాబు తదితర కాంట్రాక్ట్ అధ్యాపకులు పాల్గొన్నారు.



అంగరంగ వైభవంగా శ్రీ లక్ష్మీ నరసింహస్వామి కళ్యాణం

భీంగల్ నవంబర్ 19 జనంసాక్షి

నింబాచల క్షేత్రంపై శ్రీవారి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా దేవుని కళ్యాణ మహోత్సవం గురువారం కన్నుల పండుగ జరిగింది. అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుని కళ్యాణం తిలకించేందుకు వేలాదిగా భక్తులు తరలివచ్చారు. భీమ్గల్ సర్వసమాజ్ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మీనరసింహునికి పట్టు వస్త్రాలు సమర్పించారు.కళ్యాణ మహోత్సవం సందర్భంగా కమిటీ ఆధ్వర్యంలో పట్టు వస్త్రాలను, పుస్తే , మట్టెలు స్వామివారికి సమర్పించారు.ఈ కార్యక్రమానికి భారీ సంఖ్య భక్తులు కల్యాణాన్ని భక్తిశ్రద్ధలతో తిలకించి స్వామివారి ఆశీర్వాదం అక్షింతలు పొందారు.

విదేశీ ఉద్యోగాల పేరుతో మోసాలకు గురికావద్దు

చట్టబద్ధమైన వలస విధానాలపై అభ్యర్థులకు అవగాహన

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 19 (జనంసాక్షి):

విదేశీ ఉద్యోగాల కోసం వెళ్లే అభ్యర్థులు అప్రమత్తంగా ఉండాలని, చట్టబద్ధమైన వలస విధానాలను అనుసరించాలని అధికారులు సూచించారు. నిజామాబాద్‌లోని ఐడీఓసీ కాంప్లెక్స్‌లో వలసదారుల రక్షణ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. హైదరాబాద్ ప్రొటెక్టర్ ఆఫ్ ఎమిగ్రెంట్స్ (కార్యాలయానికి చెందిన ఆనంద్ దేవులపల్లి, ప్రవీణ్, సెక్షన్ ఆఫీసర్ కార్యక్రమానికి అధ్యక్షత వహించి మాట్లాడారు. విదేశాల్లో ఉద్యోగాలు పొందాలనుకునే అభ్యర్థులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చట్టబద్ధమైన వలస విధానాలు, లైసెన్స్ కలిగిన ఏజెంట్ల ద్వారా మాత్రమే ఉద్యోగ అవకాశాలను పొందడం వంటి అంశాలను వివరించారు. మోసపూరిత నియామకాలు, అనధికార ఏజెంట్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ), నిజామాబాద్, నిజామాబాద్, ఆర్మూర్ ఏసీపీలు పాల్గొన్నారు. రిజిస్టర్డ్ ఏజెంట్లతో పాటు విదేశీ ఉద్యోగాలపై ఆసక్తి ఉన్న అభ్యర్థులు హాజరై పలు అంశాలపై అవగాహన పొందారు.లైసెన్స్ కలిగిన ఏజెంట్ల వివరాలు:- సతీష్ - 9849107011- అశోక్ - 9866603905 విదేశీ ఉద్యోగాల కోసం వెళ్లే అభ్యర్థులు తమ పత్రాలను ముందుగానే ధ్రువీకరించుకోవాలని, నియామక సంస్థలు, ఏజెంట్ల వివరాలను పరిశీలించిన తర్వాతే ముందడుగు వేయాలని అధికారులు సూచించారు. అనధికార వ్యక్తులను నమ్మి మోసపోవద్దని హెచ్చరించారు.

తెలంగాణ వార్డు సభ్యుల ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా తప్పట్ల మోహన్

మంథని, నవంబర్ 19 (జనంసాక్షి) :



తెలంగాణ వార్డు సభ్యుల ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పెద్దపల్లి జిల్లాకు చెందిన తప్పట్ల మోహన్‌ను నియమిస్తూ వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షురాలు నాగబెల్లి జ్యోతి నియామక పత్రాన్ని అందజేశారు. వార్డు సభ్యుల ఫోరం పెద్దపల్లి జిల్లా ఇన్చార్జిగా ఉన్న తప్పట్ల మోహన్ కు కీలక బాధ్యతలు అప్పగించడం జరిగింది. ఈ నియామకం తక్షణమే అమల్లోకి వస్తుందని ఆ పత్రంలో పేర్కొన్నారు. వార్డు సభ్యుల గొంతుకను, కార్యక్రమాలను, సంక్షేమ కార్యకలాపాలను జిల్లాల్లో బలోపేతం చేయడంలో అంకితభావంతో, నిబద్ధతతో బాధ్యతలు నిర్వర్తిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా తప్పట్ల మోహన్‌కు పలువురు వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు అభినందనలు తెలియజేశారు.

జిల్లా సహకార కేంద్ర బ్యాంక్

14వ వ్యవస్థాపక దినోత్సవం వేడుకలు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 19 జనంసాక్షి:

ఉమ్మడి నిజామాబాద్ జిల్లా రైతులకు, ఖాతాదారులకు శ్రేయోభిలాషులకు ది నిజామాబాద్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లి. యొక్క 104 వ వ్యవస్థాపక దినోత్సవం శు భాకాంక్షలు తెలియజేస్తూ గురువారం ఘనంగా ఉత్సవాలు నిర్వహించారు. ఇందులో భాగంగా బ్యాంక్ ప్రధాన కార్యాలయంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ రాజా గౌడ్ ,రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ పి.లక్ష్మీనారాయణ, బ్యాంక్ అఖా నాగభూషణం వందే మరియు బ్యాంక్ జనరల్ మేనేజర్ అనుపమ కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం బ్యాంక్ అఖా నాగభూషణం స్వయంగా రక్తదానం చేసి సిబ్బందికి స్ఫూర్తిగా నిలిచారు. అదేవిధంగా బ్యాంక్ ఉన్నతాధికారులు, వివిధ విభాగాల సిబ్బంది ఉత్సాహంగా ముందుకు వచ్చి స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాజా గౌడ్ , రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ పి. లక్ష్మీనారాయణ, రెడ్ క్రాస్ సొసైటీ సిబ్బంది, బ్యాంక్ అఖా, జనరల్ మేనేజర్లు, ఇతర అధికారులు మరియు ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా రక్తదానం యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ, అత్యవసర సమయాల్లో రక్తం ఎంతోమంది ప్రాణాలను కాపాడుతుందని, ప్రతి ఒక్కరూ స్వచ్ఛంద రక్తదానానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు.బ్యాంక్ అధికారులు, సిబ్బంది స్వచ్ఛందంగా రక్తదానం చేయడం ద్వారా సామాజిక బాధ్యతతో పాటు మానవతా విలువలను చాటుకున్నారు.

వైభవంగా శ్రీ లక్ష్మీ గణపతి ప్రతిష్ఠాపన మహోత్సవం

హుజూరాబాద్, నవంబర్ 19 (జనంసాక్షి):



పట్టణంలో శ్రీ లక్ష్మీ గణపతి ప్రతిష్ఠాపన మహోత్సవం గురువారం భక్తిశ్రద్ధలతో, అత్యంత వైభవంగా కన్నుల పండువగా నిర్వహించారు. శ్రీ విద్యా ప్రసన్న తీర్థ స్వామివారి ఆధ్వర్యంలో వేద మంత్రోచ్ఛారణల నడుమ పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఘనంగా జరిగాయి.

ఈ సందర్భంగా గణపతి పూజ, సంకల్పం, పుణ్యాహవచనం, అంకురార్పణం, గోపూజ, యాగశాల ప్రవేశం, నవగ్రహ హోమం, వాస్తు హోమం తదితర పూజా కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. స్వామివారి ఆశీస్సులు పొందేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఆలయ ప్రాంగణం భక్తులతో సందడిగా మారింది. మరో రెండు రోజులపాటు ప్రతిష్ఠాపన మహోత్సవ కార్యక్రమాలు కొనసాగనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ వేడుకల్లో హుజూరాబాద్ పట్టణంతో పాటు పరిసర గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.



భిక్కనూరులో ఘనంగా ఇందిరాగాంధీ జయంతి వేడుకలు

భిక్కనూరు నవంబర్ 19 (జనంసాక్షి):

భిక్కనూరు మండల కేంద్రంలో భారత తొలి మహిళ ప్రధానమంత్రి స్వర్గీయ శ్రీమతి ఇందిరాగాంధీ జయంతి పుష్కరించుకొని విగ్రహానికి గ్రామసర్పంచ్ బల్యాల రేఖ సుదర్శన్, ఉపసర్పంచ్ దుంపల మోహన్ రెడ్డి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి,రామేశ్వర్ పల్లి సొసైటీ చైర్మన్ బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగన్న గారి నరేందర్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అందే దయాకర్ రెడ్డి ఆలయకమిటీ చైర్మన్ తాటిపాముల లింబాద్రి, మాజీ సర్పంచ్ పెద్ద బచ్చ గారి నర్సింహారెడ్డి,భిక్కనూరు సొసైటీ చైర్మన్ లింగాల రాజబాబు గౌడ్, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, పెద్దమల్లారెడ్డి సొసైటీ చైర్మన్ ఇటిక్యాల సురేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరా గాంధీకి నివాళులర్పించిన మంథని కాంగ్రెస్ నాయకులు



మంథని, నవంబర్ 19 (జనంసాక్షి) :

రాష్ట్ర సమాచార సాంకేతిక, ఎలక్ట్రానిక్స్, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబు సూచన మేరకు మంథని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్ ఆధ్వర్యంలో భారతరత్న, ఉక్కు మహిళ, తొలి మహిళా ప్రధాని ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు క్యాంపు కార్యాలయంలో ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంథని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్, మున్సిపల్ చైర్మన్ పోడ్నాల శ్రీనివాస్, ఎస్సీ విభాగం డివిజన్ అధ్యక్షుడు మంథని సత్యం, ఎస్సీ విభాగం మండల అధ్యక్షుడు మంథని రాకేష్, జిల్లా రవాణా సంస్థ సభ్యుడు మంథని సురేష్, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి అయిలి శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్మన్ పెండ్రు రమాదేవి ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, చైర్మన్లు, వైస్ చైర్మన్లు, మున్సిపల్ కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు, గ్రామ సర్పంచులు, ఉప సర్పంచులు, మాజీ ప్రజాప్రతినిధులు, యువజన కాంగ్రెస్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, అన్ని విభాగాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

మంథని అభివృద్ధిని చూసి ఓర్వలేక పోతున్న పుట్ట మధు..!

మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్



మంథని, నవంబర్ 19, (జనంసాక్షి) :

మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుది అవగాహన లేని అవివేకమని మంథని మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్ అన్నారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వైస్ చైర్మన్ ముస్కుల సయేందర్ రెడ్డితో కలిసి ఆయన మాట్లాడుతూ.. మంథని నియోజక వర్గంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు చేస్తున్న అభివృద్ధిని చూసి మధు ఓర్వలేక పోతున్నారని ఆయన పేర్కొన్నారు. ఐదో వార్డు కూచిరాజు పల్లెలో శిధిలావస్థలో ఉన్న ప్రాథమిక పాఠశాల భవనాన్ని స్థానికుల కోరిక మేరకు తొలగించి 40 లక్షలతో కొత్త బిల్డింగ్ నిర్మాణానికి మంత్రి ప్రొసీడింగ్ ఇప్పించడం జరిగిందన్నారు. అలాగే ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నిర్మాణానికి నిధులు మంజూరు అయ్యాయని ఇవేవీ తెలుసుకోకుండా అసత్యపు ఆరోపణలతో ప్రజలను తప్పుతో పట్టించడం సిగ్గుచేటని ఆయన పుట్ట మధుకు హితవు పలికారు. ఎలాంటి పక్షపాతం లేకుండా మంథని టౌన్ కు 220 ఇందిరమ్మ గృహాలు మంత్రి మంజూరు చేయించారని రానున్న 2029 శాసనసభ ఎన్నికల్లో శ్రీధర్ బాబుకు 50 వేల మెజారిటీ రావడం ఖాయమన్నారు. విలాసవంతమైన భవనాలు నిర్మించుకోవడానికి పాఠశాల భవనమును కూర్చున్నారని మధు అనడం ఆయన మూర్ఖత్వం అన్నారు. జేఎన్టీయూ పాఠశాల రావడం వల్ల డ్రగ్స్ వ్యాప్తి చెందాయని బి ఫార్మసీ వస్తే ఇంకేం అవుతుందో అని మధుమతి స్థిమితం లేకుండా మాట్లాడుతున్నారని ఆయన ఆగ్రహం చెందారు. అనంతరం వైస్ చైర్మన్ ముస్కుల సయేందర్ రెడ్డి మాట్లాడుతూ.. తన వార్డు పరిధిలోని పాఠశాల భవనాన్ని అకారణంగా పోలుస్తున్నారని పుట్ట మధు చెప్పడంపై స్థానికుల్లో ఆగ్రహం నెలకొందన్నారు. శిధిలావస్థలో ఉన్న పాఠశాల భవనం వల్ల విద్యార్థులకు ప్రమాదకరంగా మారిందని స్థానికులు జానీ నేతృత్వంలో శ్రీధర్ బాబుకు విన్నవించగా నూతన భవన నిర్మాణానికి 40 లక్షల మంజూరు చేయించారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రజా సమస్యలపై ఏమాత్రం అవగాహన లేకుండా మధు మాట్లాడుతున్నాడని, ఎస్సీలకు క్షమాపణ చెప్పాకే కూచిరాజు పల్లెలో అడుగు పెట్టాలన్నారు. ఈ విలేకరుల సమావేశంలో కౌన్సిలర్లు పెంటరి రాజు, నూకల కమల్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా సెల్ ప్రధాన కార్యదర్శి ఆరెల్లి కిరణ్ కుమార్ గౌడ్, ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షుడు మంథని సత్యం, టౌన్ అధ్యక్షుడు నాగేల్లి జానీ, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి తోకల మల్లేష్, పార్టీ సీనియర్ నాయకులు ఎరుకల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ కుటుంబ భీమా సభకు బయలుదేరిన కాంగ్రెస్ శ్రేణులు..

గంభీరావుపేట నవంబర్ 18 జనం సాక్షి



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం నుంచి సిద్దిపేటలో నిర్వహించే ఇందిరమ్మ కుటుంబ భీమా భారీ బహిరంగ సభకు కాంగ్రెస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. మండల వ్యాప్తంగా నాయకులు, కార్యకర్తలు జన సమీకరణ చేసి , ప్రత్యేక వాహనాలలో సభకు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మహమ్మద్ హమీద్, పీఏసీఎస్ చైర్మన్ వేషాల వెంకటి తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

కేశవపట్నం గ్రామసభలో రసాభాస.. ఇందిరమ్మ కమిటీపై గ్రామస్తుల ఆగ్రహం



కేశవపట్నం మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో సుమారు 400 మంది నిరుపేదలు ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకోగా, కొద్దిమందికే ఇళ్లు మంజూరు కావడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. దరఖాస్తు చేసుకున్న వారిలో నిజమైన అర్హులను గుర్తించి, ఎంపిక ప్రక్రియను బహిరంగంగా వెల్లడించాలని డిమాండ్ చేశారు.

-90 శాతం అంగవైకల్యం ఉన్న చిన్నారికి పింఛన్ ఏదీ?

గ్రామసభలో ఓ మహిళ తన ఆరేళ్ల కుమార్తెకు 90 శాతం అంగవైకల్యం ఉన్నప్పటికీ ఇప్పటివరకు చేయూత పింఛన్ మంజూరు కాలేదని ఆవేదన వ్యక్తం చేసింది. ఎన్నికల సమయంలో ఓట్ల కోసం ఇంటింటికీ తిరిగే నాయకులు, ప్రజలు సమస్యల్లో ఉన్నప్పుడు మాత్రం పట్టించుకోవడం లేదని అసహనం వ్యక్తం చేసింది. తన కుమార్తెకు ప్రతినెలా రూ.6 వేల నుంచి రూ.10 వేల వరకు ఖర్చు చేసి ఫిజియోథెరపీ చికిత్స చేయిస్తున్నానని తెలిపింది. కనీసం పింఛన్ అందితే కుటుంబానికి కొంత ఆర్థిక భరోసా లభిస్తుందని భావించానని, అయితే స్థానిక నాయకులు, అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఇప్పటికీ పింఛన్ మంజూరు కాలేదని వాపోయింది. అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్లు అందించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించినప్పటికీ క్షేత్రస్థాయిలో అమలు కావడం లేదని పేర్కొంటూ తన సమస్యను గ్రామసభ దృష్టికి తీసుకొచ్చింది.ఇదే విధంగా గ్రామంలోని పలువురు నిరుపేదలు తమకు అర్హత ఉన్నప్పటికీ ఇందిరమ్మ ఇళ్లు, చేయూత పింఛన్లు తదితర సంక్షేమ పథకాలు అందడం లేదని సభలో ప్రశ్నించారు. ప్రభుత్వ పథకాలు నిజమైన లబ్ధిదారులకు చేరాల్సి ఉండగా, ఎంపిక ప్రక్రియలో ఎదురవు తున్న సమస్యలతో అర్హులు నష్టపోతు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల నుంచి వరుసగా ప్రశ్నలు, అభ్యంతరాలు రావడంతో గ్రామసభలో కొంతసేపు వాగ్వాదం చోటుచేసుకుంది.

అర్హుల జాబితా పంపడమే మా బాధ్యత: సర్పంచ్

గ్రామస్తుల ప్రశ్నలకు సర్పంచ్ గోదారి రాజేంద్రప్రసాద్ స్పందిస్తూ.. ఇందిరమ్మ ఇళ్ల పథకం గ్రామపంచాయతీ పాలకవర్గం ఏర్పడకముందే ప్రారంభమైందని, అప్పట్లో జరిగిన ఎంపిక ప్రక్రియపై తమకు పూర్తి సమాచారం లేదని వివరించారు. ప్రస్తుత పాలకవర్గం ఏర్పడిన తర్వాత నిజమైన అర్హులకు ఇళ్లు అందాలనే ఉద్దేశంతో గ్రామపంచాయతీ తరఫున అర్హుల పేర్లను సంబంధిత కమిటీకి పంపిస్తున్నామని తెలిపారు. తుది లబ్ధిదారుల జాబితాను ఇందిరమ్మ కమిటీనే రూపొందిస్తుందని, గ్రామపంచాయతీ పాలకవర్గం నుంచి అర్హుల పేర్లను సూచించడం వరకే తమ బాధ్యత ఉంటుందని స్పష్టం చేశారు. అలాగే పింఛన్లు మంజూరు కాని వారి వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తామని, ఏయే కారణాలతో, ఎలాంటి సాంకేతిక సమస్యల వల్ల పింఛన్లు నిలిచిపోయాయో పూర్తి వివరాలను గ్రామపంచాయతీ కార్యదర్శి ద్వారా త్వరలో వెల్లడిస్తామని తెలిపారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ పింఛన్ అందేలా తనవంతు కృషి చేస్తా నని హామీ ఇచ్చారు. సర్పంచ్ వివరణ, హామీతో గ్రామస్తులు కొంత శాంతించడంతో గ్రామసభ సద్దుమణిగింది.ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో పారదర్శకత, అర్హుల గుర్తింపు, ప్రజలకు సమాధానాలు చెప్పాల్సిన బాధ్యతపై ఈ గ్రామసభలో వ్యక్తమైన ప్రశ్నలు చర్చనీయాంశంగా మారాయి. ముఖ్యంగా సుమారు 400 మంది ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న నేపథ్యంలో ఎంపికైన వారి వివరాలు, మిగిలిన దరఖాస్తుల స్థితిగతులను అధికారులు స్పష్టంగా వెల్లడించాల్సిన అవసరం ఉందని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఆకుపత్తిని విజయకుమార్, పంచాయతీ కార్యదర్శి నరసయ్య, వార్డు సభ్యులు బంజారా సంపత్, కల్లూరి పోచయ్య, కల్లేపల్లి కిరణ్, గొల్లిపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. గ్రామస్తులు, యువకులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.



లబ్ధిదారులకు పింఛను మంజూరీ పత్రాలు అందజేసిన సర్పంచ్

గంగాధర నవంబర్ 19 (జనంసాక్షి):

మండలంలోని హిమ్మత్ నగర్ గ్రామంలో గురువారం గ్రామ సర్పంచ్ బీర్ల ఆనందం పింఛను మంజూరీ పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. గీతాకార్మికులకు,చేనేత కార్మికులు,వితంతులు,వికలాంగులకు ప్రభుత్వం నూతనంగా మంజూరి చేసిన పింఛను పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మమత, మరియు వార్డు సభ్యులు కమలాపురం లలితవ్వ, మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

రత్నాపూర్‌లో వైభవంగా పోచమ్మ తల్లి మారు కొలుపు

రామగిరి జనం సాక్షి :



రామగిరి మండలం రత్నాపూర్ గ్రామ దేవత పోచమ్మ తల్లి మారు కొలుపు ఉత్సవాలు గురువారం ఘనంగా జరిగాయి. రత్నాపూర్ గ్రామంలో కన్నులపండువగా, అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు ఆధ్వర్యంలో మారు కొలుపు నిర్వహించారు. ఈ నెల 11,12 వ తేదీలలో పోచమ్మ కొలుపు జరిగిన విషయం విదితమే. ఈఉత్సవాల సందర్భంగా పోచమ్మ తల్లి ఆలయాన్ని,బొడ్రాయి ని ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికను బంతిపూల తోరణాలు, విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు. అమ్మవారికి వేదమంత్రోచ్చారణల నడుమ ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. మహిళలు సాంప్రదాయ వస్త్రధారణతో తలపై బోనాలు ఎత్తుకుని, డప్పు చప్పుళ్లు, మంగళవాయిద్యాల నడుమ ఊరేగింపుగా బొడ్రాయి వద్దకు తరలివచ్చారు. అమ్మవారికి బోనాలు, పసుపు కుంకుమలు సమర్పించి తమ మొక్కులు చెల్లించుకున్నారు.మారు కొలుపు ఆచారం: ప్రధాన జాతర లేదా కొలుపు జరిగిన తర్వాత, గ్రామ ఆచారం ప్రకారం నిర్వహించే 'మారు కొలుపు' వేడుకలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. సంప్రదాయబద్ధంగా అమ్మవారికి నైవేద్యాలు, బలులు సమర్పించి గ్రామంపై అమ్మవారి చల్లని చూపు ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ భద్రపు ప్రవళిక ప్రశాంత్, వార్డు సభ్యులు కండే.గట్టయ్య, కనవేణ. సదానందం,కొండు అంజన్న, సందేవేన కుమార్, బొంగురాల రవి భోగే ప్రకాష్, భోగే. సతీష్, ధర్ముల.సంజీవ్, సోమరపు కనకయ్య, బాద్రాపు రంగయ్య,ముడుసు నర్సయ్య, తుల.శ్రీనివాస్ రావు, కలికోట జనార్దన్, కలికోట.భూమయ్య, జక్కుల రాజయ్య, ధర్ముల భూమయ్య, బూత్కూరి.శ్రీనివాస్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

రైతుల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి : బోధన్ మార్కెట్ కమిటీ చైర్మన్ నాగేశ్వర్ రావు



బోధన్, నవంబర్ 19 (జనంసాక్షి) :

రైతుల అభివృద్ధి కోసం ప్రత్యేక దృష్టిసారించి వారి వెన్నంటే ఉంటామని బోధన్ మార్కెట్ కమిటీ చైర్మన్ నాగేశ్వర్ రావు స్పష్టం చేశారు. గురువారం బోధన్ మార్కెట్ కమిటీ కార్యాలయంలో అధికారులు, నూతన డైరెక్టర్లతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ నాగేశ్వర్ రావు మాట్లాడుతూ, బోధన్ ఎమ్మెల్యే ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి ఆదేశాలతో బోధన్ మార్కెట్ కమిటీ పరిధిలోని గ్రామాలలో రైతుల సమస్యల పరిష్కారం చేయడంతో పాటు వారి అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రణాళికలను రూపొందించడం జరుగుతుందన్నారు. అయితే ప్రస్తుతం ఎల్ నినో ప్రభావంతో రైతులు ఆరుతడి పంటలపై దృష్టి సారించాలని తద్వారా కరువును విజయవంతంగా ఎదుర్కోవచ్చని ఆయన స్పష్టం చేశారు. ఆరుతడి పంటలు వేసే రైతులకు ప్రభుత్వం ఉచితంగా విత్తనాలు అందించడంతో పాటు సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లను సైతం అందిస్తుందని అందువల్ల రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆరుతడి పంటలు వేయాలని బోధన్ మార్కెట్ కమిటీ చైర్మన్ నాగేశ్వర్ రావు కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ అధికారులు భారతి, బోధన్ సహకార సంఘం చైర్మన్ కోటపోత రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలకు కేశవపట్నం విద్యార్థిని

-రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ..

ఈ నెల 23 నుంచి మహారాష్ట్రలో జాతీయ పోటీలు



శంకరపట్నం, నవంబర్ 19, జనం సాక్షి:

శంకరపట్నం మండలం కేశవపట్నం ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని దుర్గం ఆది దుర్గ జాతీయస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికై గ్రామానికి, పాఠశాలకు గర్వకారణంగా నిలిచింది. ఈ నెల 13 నుంచి 15వ తేదీ వరకు సంగారెడ్డి జిల్లా దౌలతాబాద్‌లో నిర్వహించిన రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీల్లో 14 ఏళ్ల బాలికల విభాగంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి పోటీలకు అర్హత సాధించింది. ఈ నెల 23 నుంచి 27వ తేదీ వరకు మహారాష్ట్రలోని షిరిడీలో జరగనున్న జాతీయస్థాయి పోటీల్లో ఆమె తెలంగాణ రాష్ట్రం తరఫున ప్రాతినిధ్యం వహించనుంది.ఈ సందర్భంగా గురువారం కేశవపట్నం ఉన్నత పాఠశాలలో గ్రామ సర్పంచ్ గోదారి రాజేంద్రప్రసాద్, ఉపసర్పంచ్ ఆకుబత్తిని విజయకుమార్ విద్యార్థిని ఆది దుర్గను ఘనంగా సన్మానించి అభినందించారు. ఆమెతో పాటు విద్యార్థిని ప్రతిభకు తోడ్పాటునందించిన పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుభాష్, ఫిజికల్ డైరెక్టర్ భక్తు రాజ్‌కుమార్‌లను శాలువాలతో సత్కరించారు. గ్రామానికి చెందిన సీనియర్ క్రీడాకారులు సైతం ఆది దుర్గను అభినందించి భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా సర్పంచ్ గోదారి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో ఎంతో ప్రతిభ దాగి ఉందని, సరైన ప్రోత్సాహం, శిక్షణ అందిస్తే జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించగలరని అన్నారు. ప్రధానోపాధ్యాయుడు సుభాష్ ప్రోత్సాహంతో ఫిజికల్ డైరెక్టర్ భక్తు రాజ్‌కుమార్ విద్యార్థులకు వాలీబాల్ క్రీడలో అవసరమైన మెలకువలు నేర్పిస్తూ, నిరంతరం శిక్షణ అందించారని పేర్కొన్నారు. వారి కృషి, విద్యార్థిని పట్టుదలతోనే ఆది దుర్గ జాతీయస్థాయికి ఎంపికైందని తెలిపారు. తమ గ్రామానికి చెందిన విద్యార్థిని జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావడం గ్రామ ప్రజలందరికీ గర్వకారణమని పేర్కొంటూ, జాతీయస్థాయి పోటీల్లోనూ విజయం సాధించి గ్రామానికి, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ప్రధానోపాధ్యాయుడు సుభాష్ మాట్లాడుతూ.. విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యాలను వెలికితీసేందుకు పాఠశాలలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటు న్నామని తెలిపారు. ఉమ్మడి జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలను తమ పాఠశాలలో నిర్వహించేందుకు ఆర్థికంగా సహకరించిన సర్పంచ్ గోదారి రాజేంద్రప్రసాద్, ఉపసర్పంచ్ ఆకుబత్తిని విజయకుమార్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామస్థాయి నుంచి జాతీయస్థాయి వరకు విద్యార్థులు ఎదిగేందుకు ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, క్రీడాకారుల సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గోదారి రాజేంద్రప్రసాద్, ఉపసర్పంచ్ ఆకుబత్తిని విజయకుమార్, ప్రధానోపాధ్యాయుడు సుభాష్, ఫిజికల్ డైరెక్టర్ భక్తు రాజ్‌కుమార్, సీనియర్ క్రీడాకారులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అల్మాస్‌పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు

ఎల్లారెడ్డిపేట, నవంబర్ 19, (జనంసాక్షి) :

ఎల్లారెడ్డిపేట మండలంలోని అల్మాస్‌పూర్ జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులందరూ స్వయం పరిపాలన దినోత్సవంను జరుపుకున్నారు. భారతదేశ తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం నవంబర్ 14న బాలల దినోత్సవాన్ని జరుపుకుంటామని ప్రధానోపాధ్యాయులు పూదరి కుమారస్వామి తెలిపారు. ఈ సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు బాలల దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. పిల్లలే దేశ భవిష్యత్తు అని, ప్రతి విద్యార్థి క్రమశిక్షణ, పట్టుదల, ఆత్మవిశ్వాసంతో విద్యను అభ్యసించి ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఉపాధ్యాయులు సూచించారు. సర్పంచ్ నాగేల్లి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ అన్ని వృత్తులలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో గొప్పది అని ఈ రోజు స్వయం పరిపాలన దినోత్సవంలో పాల్గొనన విద్యార్థులు అందరికి ఉపాధ్యాయుడు విద్యార్థులు అందరికి ఉపాధ్యాయుడు విద్యార్థులకు ఒక పాఠం అర్థం కావడానికి ఎంత కష్టపడతాడో దాదాపు అర్థమైందని అదేవిధంగా విద్యార్థులు ఎంతో కష్టపడి చదువుకొని ఉన్నత స్థానాలు అధిరోహించాలని కోరారు. ఉపసర్పంచ్ కొర్రి అనిల్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ అవర్చుకోవాలని దాని ద్వారానే ఉన్నత స్థానాలను చేరుకోగలమని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటలు, పాటలు, ప్రసంగాలతో ఉత్సాహంగా పాల్గొన్నారు. స్వయం పరిపాలన దినోత్సవ వేడుకల విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పూదరి కుమారస్వామి, గ్రామ సర్పంచ్ నాగెల్లీ వెంకట్‌రెడ్డి, ఉపసర్పంచ్ కొర్రి అనిల్, పాలకవర్గం సభ్యులు, ఉపాధ్యాయులు పాశం వెంకట్‌రెడ్డి, మల్లికార్జున్ లక్ష్మణ్, మల్లారెడ్డి, భవాని, భాస్కర్, దేవేందర్, షేక్ బాబు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

భారతీయ జనతా పార్టీ పంచాయతీరాజ్ సెల్ పెద్దపల్లి జిల్లా కన్వీనర్‌గా మేకల కార్తీక్ యాదవ్ నియామకం

సుల్తానాబాద్,నవంబర్ 19(జనంసాక్షి) :

పెద్దపల్లి జిల్లా భారతీయ జనతా పార్టీ పంచాయతీరాజ్ సెల్ జిల్లా కన్వీనర్‌గా సుల్తానాబాద్ మండలం మియాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ మేకల కార్తీక్ యాదవ్ ను నియమిస్తూ బీజేపీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కర్ర సంజీవరెడ్డి అధికారిక ప్రకటన విడుదల చేశారు.ఈ సందర్భంగా మేకల కార్తీక్ యాదవ్ మాట్లాడుతూ, తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన జిల్లా అధ్యక్షులకు, పార్టీ రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.పార్టీ అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తూ, పంచాయతీరాజ్ వ్యవస్థలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు.ఈ నియామకం పట్ల పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ మేకల కార్తీక్ యాదవ్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

- చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ నుచ్చు శ్రీనివాస్

సుల్తానాబాద్,నవంబర్ 19(జనంసాక్షి) :

యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ నుచ్చు శ్రీనివాస్ అన్నారు.తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ,హైదరాబాద్ ఆదేశాల మేరకు,జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ శ్రీమతి సునీత కుంచాల సూచనలతో గురువారం సుల్తానాబాద్ పట్టణంలోని మహాత్మా జ్యోతిబాపూలే మహిళా డిగ్రీ కళాశాల లో డ్రగ్స్ వినియోగంపై విద్యార్థినీలకు న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ నుచ్చు శ్రీనివాస్, డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ భాను కృష్ణ మాట్లాడుతూ, నేటి యువత మత్తు పదార్థాలకు బానిసై తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

డ్రగ్స్ వల్ల ఆరోగ్యం పూర్తిగా దెబ్బతినడమే కాకుండా, చదువు,కుటుంబం,జీవితం అన్నీ నాశనం అవుతాయని హెచ్చరించారు.విద్యార్థినులు ఎట్టి పరిస్థితుల్లోనూ మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, స్నేహితుల ప్రోద్బలంతో కూడా వాటి జోలికి వెళ్లవద్దని సూచించారు. మాదకద్రవ్యాలకు ఎవరైనా బానిసలైనట్లయితే వారికి కౌన్సెలింగ్, చికిత్స, పునరావాస సేవలను పొందే విధానాలపై అవగాహన కల్పించారు.

మాదకద్రవ్యాలకు సంబంధించి ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా ఉండాలని,అలాంటి విషయాలు మీ దృష్టికి వచ్చినట్లయితే వెంటనే సమీపంలో ఉన్న పోలీస్ స్టేషన్ కు గానీ,జిల్లా న్యాయ సేవాధికార సంస్థకు 15100 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా తెలపాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా బి.వనజ,అధ్యాపకులు,విద్యార్థినులు పాల్గొన్నారు.



అంజన్న ఆలయ రాజగోపురంపై కలశాల ఏర్పాటు

మల్యాల నవంబర్ 19 (జనంసాక్షి)

తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం జగిత్యాల జిల్లా మల్యాల మండలం ముత్యంపేట గ్రామంలోని కొండగట్టులోని శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానములో సుమారు 60 సంవత్సరాల అనంతరం నవంబర్ 15 నుండి 20 వరకు నిర్వహిస్తున్న చందనోత్పాదనం (తొలగించడం) మహాసంప్రోక్షణ అనంతరం నవంబర్ 21 నుండి డిసెంబర్ 29వ తేదీ(40 రోజులు) శ్రీ స్వామివారి నిజరూప దర్శన మహోత్సవ ఆలయ ఆగమ శాస్త్ర సంప్రదాయాలకు అనుగుణంగా చేపట్టిన కార్యక్రమంలో భాగంగా గురువారం ఆలయ రాజగోపురంపై పవిత్రమైన కలశాలను ఏర్పాటు చేశారు. యాగశాలలో వేద పండితులు,అర్చకుల ఆధ్వర్యంలో వివిధ వైదిక పూజా కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు.యాగశాలలో ప్రత్యేక పూజలు, హోమాది కార్యక్రమాలతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది.కార్యక్రమంలో ఆలయ ఈవో అంజనా రెడ్డి ఆలయ అర్చకులు వేద పండితులు అధికారులు భక్తులు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి చెస్ పోటీల్లో మానేరు విద్యార్థికి తృతీయ స్థానం



కరీంనగర్ కల్చరల్, నవంబర్ 19,(జనంసాక్షి):

జిల్లా స్థాయి చదరంగ పోటీల్లో మానేరు విద్యాసంస్థల విద్యార్థి ఈ.లిఖిత్ చైతన్య తృతీయ స్థానం సాధించాడు.కరీంనగర్‌లో గజ్వేల్ విశ్వనాథ్ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచి మూడో స్థానాన్ని కైవసం చేసుకున్నాడు.ఈ సందర్భంగా మానేరు విద్యాసంస్థల అధినేత కడారి అనంతరెడ్డి,డైరెక్టర్ కడారి సునీతారెడ్డి విద్యార్థిని అభినందించారు.చదరంగ పోటీల్లో మరిన్ని విజయాలు సాధించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.అలాగే పాఠశాల ప్రిన్సిపల్ జి.సరితారెడ్డి, పీఈటీలు మహేందర్,అఖిలాస,ఉపాధ్యాయులు,విద్యార్థులు లిఖిత్ చైతన్యను అభినందించారు.

పుస్తక పాఠాలతో పాటు పౌరాణిక విజ్ఞానం అవసరం

- పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ

- రామాయణం సినిమా వీక్షించిన ఐపీఎస్ విద్యార్థులు

సుల్తానాబాద్,నవంబర్ 19(జనంసాక్షి) :



విద్యార్థులకు పుస్తక పాఠాలతో పాటు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, పురాణ ఇతిహాసాలపై అవగాహన అవసరమని ఇండియన్ పబ్లిక్ పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్,ప్రిన్సిపల్ మాటేటి కృష్ణప్రియ అన్నారు.ఈ సందర్భంగా గురువారం సుల్తానాబాద్‌లోని శ్రీరామ థియేటర్‌లో ఇండియన్ పబ్లిక్ పాఠశాలకు చెందిన ఒకటో తరగతి నుంచి 9వ తరగతి వరకు విద్యార్థులకు రామాయణం సినిమాను ప్రదర్శించారు.విద్యార్థులు ఎంతో ఆసక్తిగా సినిమాను వీక్షించారు.రామాయణం ద్వారా శ్రీరాముడి ఆదర్శ జీవితం, ధర్మనిరతి, తల్లిదండ్రుల పట్ల గౌరవం, సోదర ప్రేమ, సత్యనిష్ఠ, మంచి నడవడిక వంటి విలువలను విద్యార్థులు తెలుసుకునే అవకాశం కలిగిందని వారు పేర్కొన్నారు. పాఠ్యాంశాలతో పాటు ఇటువంటి పౌరాణిక గాథలను పరిచయం చేయడం వల్ల చిన్నారుల్లో నైతిక విలువలు, సంస్కృతి, సంప్రదాయాల పట్ల గౌరవం పెరుగుతుందని తెలిపారు.విద్యార్థులకు విద్యతో పాటు వ్యక్తిత్వ వికాసం,జీవిత విలువలను అందించడమే పాఠశాల లక్ష్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



ఇందిరమ్మ జీవిత భీమా పోస్టర్లను ఆవిష్కరించిన నాయకులు

బోధన్, నవంబర్ 19 (జనంసాక్షి) :

కాంగ్రెస్ ప్రభుత్వం తెల్ల రేషన్ కార్డుదారులకు ప్రవేశపెట్టిన ఇందిరమ్మ జీవిత భీమా పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని బోధన్ కాంగ్రెస్ నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం బోధన్ మార్కెట్ కమిటీ కార్యాలయం ఆవరణలో ఇందిరమ్మ జీవిత బీమా పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బోధన్ మార్కెట్ కమిటీ చైర్మన్ నాగేశ్వర్ రావు, టిపిసిసి డెలిగేట్ గంగా శంకర్, ఎడపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పులి శ్రీనివాస్ రావు, బోధన్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంకు దాము, జైత్రాపూర్ సహకార సంఘం చైర్మన్ కరుటూరి సత్యనారాయణ, జిల్లా ఆత్మ చైర్మన్ కృష్ణ, సాలూర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మందర్న రవి, బోధన్ సహకార సంఘం చైర్మన్ కోట పోతారెడ్డి, ఆమ్దాపూర్ సహకార సంఘం చైర్మన్ సూరే రవి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గణపతి రెడ్డి, సంజీవ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, కౌన్సిలర్ ఆదినారాయణ, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు లింగం, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ బొబ్బిలి శ్రీనివాస్, పాల్గొన్నారు.

ఘనంగా ఇందిరాగాంధీ జయంతి వేడుకలు



గంభీరావుపేట నవంబరు 18 జనం సాక్షి

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నిమ్మల తిరుపతి గౌడ్ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు జోగు సురేష్, పట్టణ అధ్యక్షుడు నల్ల రాజుకుమార్, మండల కార్యవర్గ సభ్యులు బంగ్లా రాజా గౌడ్, రాగుల అంజిరెడ్డి, లక్ష్మీనారాయణ గౌడ్, గుర్రం రాజు, ముచ్చర్ల సర్పంచ్ నక్క ప్రశాంత్, పలువురు గ్రామ శాఖ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తిమ్మాపూర్ విహెచ్‌పి నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక



కరీంనగర్ కల్చరల్, నవంబర్ 19,(జనంసాక్షి):

విశ్వహిందూ పరిషత్ (విహెచ్‌పి) కరీంనగర్ జిల్లా ప్రఖండ పర్యటనలో భాగంగా గురువారం తిమ్మాపూర్ మండలం మహాత్మానగర్‌లోని శ్రీ తపాల లక్ష్మీనరసింహస్వామి ఆలయ ప్రాంగణంలో ముఖ్య సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి విహెచ్‌పి క్షేత్ర సంఘటన కార్యదర్శి గుమ్మల సత్యం,ప్రాంత సేవా ప్రముఖ్ కోమల రాజేందర్ రెడ్డి,విభాగ్ కార్యదర్శి అయోధ్య రవి,కరీంనగర్ జిల్లా కార్యదర్శి ఉప్పుల శ్యామ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా తిమ్మాపూర్ మండల విహెచ్‌పి నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.మండల అధ్యక్షుడిగా గాశిపనాధుల శ్రీనివాస్,కార్యదర్శిగా కుమ్మరాజుల హరీష్,బజరంగదళ్ మండల సంయోజక్‌గా వకళాభరణం మాధవ్ ఎన్నికయ్యారు.అనంతరం గుమ్మల సత్యం మాట్లాడుతూ హిందూ సమాజం సంఘటితంగా ముందుకు సాగాలని,ధర్మ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.సమాజ హితం,సేవా కార్యక్రమాలు,హిందూ ధర్మ పరిరక్షణే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని సూచించారు.సేవా కార్యక్రమాల ద్వారా సమాజంలో మార్పు తీసుకురావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్,బజరంగదళ్ కార్యకర్తలు,వివిధ క్షేత్రాల ప్రతినిధులు,హిందూ బంధువులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.